

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

బుధవారం 4 జూన్ 2025 పేజీలు 8


డిఫాల్ట్ ఉన్న రైస్ మిల్లర్లు సి.యం.ఆర్ బియ్యని

## వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి

- రైతులు పండించిన ధాన్యం మిల్లులకు అప్పగిస్తే బయట నిల్వ చేయడం దారుణం
- ధాన్యం తడిచిపోయింది సి. యం.ఆర్ ఇవ్వలేము అనడం క్షమించరాని నేరం
- ప్రభుత్వం ఇచ్చిన వడ్లు తీసుకోకుండా ప్రైవేటుగా వడ్లు తీసుకొని మిల్లింగ్ చేసే మిల్లులపై చర్యలు కఠిన చర్యలు తీసుకుంటాం
- డిఫాల్ట్ మిల్లర్లు బియ్యం బకాయిని క్లియర్ చేసి నిజాయితీగా ముందుకు వస్తే సహకరించేందుకు సిద్ధం
- పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉన్న రైస్ మిల్లులు సగానికి పైగా డిఫాల్ట్ అయి ఉండటం ధాన్యం సేకరణకు ప్రధాన సమస్యగా మారిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ అన్నారు. మంగళ వారం ఉదయం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ సి. సమావేశ మందిరంలో వరి కొనుగోలు పై వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు, మిల్లర్లు, ఐ.కే.పి, పి. ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్, వనపర్తి అదనపు కలెక్టర్లు




పాల్గొన్నారు. సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ వరి కొనుగోలు విషయంలో రాష్ట్రంలో ఎక్కడా లేని సమస్య నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వస్తుందని అన్నారు. దీనికి ప్రధాన కారణం వనపర్తి జిల్లాలో 184 రైస్ మిల్లులు ఉండగా సగానికి పైగా డిఫాల్ట్ అయి ధాన్యం తీసుకోవడంలో దూరంగా ఉండటం ఏంటని విస్మయం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో సైతం సగానికి పైగా మిల్లులు డిఫాల్ట్ అయ్యాయన్నారు. వనపర్తి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి అయితే మిల్లింగ్ చేయడానికి మిల్లులు లేకపోతే మిల్లింగ్ ఎవరు చేస్తారని ప్రశ్నించారు. తాత్కాలికంగా గోదాముల్లో నిల్వ చేసినప్పటికీ అంతిమంగా తిరిగి మిల్లులకు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానికఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం తిరుమలగిరి, మునిమోక్షం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎవరికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని, వారి హాయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటి హామీ అమలు చేస్తున్నామని, ప్రతి సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని , అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళు వస్తాయని ఆయన తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, చెన్నయ్య, నవనీత, షబ్బీర్ హుస్సేన్, యాదిరెడ్డి, రఘు దాసరి, శారద , రఘుపతి రెడ్డి, లింగం నాయక్, కేశవులు మండల తహశీల్దార్ కిష్యానాయక్, ఎంపిడిఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే మా అభిమతం.. సంక్షేమమే మా నినాదం

- 11 ఏళ్ల ఏన్డీయే పాలనపై ఎంపీ డీకే అరుణ దిశానిర్దేశం



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా బీజేపీ కార్యాలయంలో 11 ఏళ్ల ప్రభుత్వం మోదీ సంకల్పంతో సాకారం ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యశాల 11 ఏళ్ల మోదీ పాలనతో సాధించిన విజయాలు, ఘనతలపై ఈనెల 4 నుంచి 25వరకు చేపట్టబోయే కార్యక్రమాలు, కార్యాచరణపై డీకే. అరుణ దిశానిర్దేశం చేశారు. 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే, దేశంలో గత 60 ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో చేసి చూపిన ఘన ప్రధాని మోదీ దే, సాహసోపేత నిర్ణయాలు. ఒక 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాఖ్ రద్దు, వక్స్ సవరణ చట్టం, అయోధ్య రామ మందిర నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని సాహెూసపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయి. ఈ 11 ఏళ్ల మోదీ పాలనలో భారత్ ప్రపంచదేశాలలో అగ్రగామిగా పురోభివృద్ధి సాధిస్తోంది. అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఈ దేశంలో ప్రధాని మోదీని

మిగతా 2లో

## లక్ష్యసాధన కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

- ఇందిరమ్మ ఇండ్ల రెండో దశకు శ్రీకారం - గృహ నిర్మాణానికి ప్రభుత్వ సాయం
- ఇందిరమ్మ ఇండ్లుకు ఇసుక ఉచితం - హౌసింగ్ ఎండి, వీ.పీ గౌతమ్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పేదల ఆశలకు ఆదరణగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, లక్ష్యసాధన కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని హౌసింగ్ ఎండి, వీ.పీ గౌతమ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి, వీ.పీ గౌతమ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఎంపిక చేసిన పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓల తో, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్‌సంతోష్‌తో కలిసి జిల్లాలో మొదటి దశలో చేపట్టిన పైలెట్ గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఇందిరమ్మ ఇండ్ల రెండో దశలో ఎంపిక చేయనున్న లబ్ధిదారుల వివరాలపై రాష్ట్ర హౌసింగ్ ఎండి, వీ.పీ గౌతమ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 మండలాలు, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపాలిటీల వారిగా ఇండ్ల నిర్మాణాల పురోగతి పై ఆరా తీశారు, ఇందిరమ్మ ఇండ్లు వివరాలు అడిగి తెలుసుకొని, త్వరగా ఎలా పూర్తి చేయాలో సూచనలు చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎండి, వీ.పీ గౌతమ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, %ా%. మాట్లాడుతూ పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ, కమిటీలు గుర్తించిన వారితో పాటుగా ఎవరైనా నిరుపేదలు ఉంటే పూర్తి వివరాలు తీసుకొని ఇండ్లు ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని తెలిపారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక అయిన గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.



మిగతా 2లో

## వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నుండి వడ్లు తీసుకోకుండా గట్టిగా ప్రైవేట్ వడ్లు తీసుకొని మిల్లింగ్ చేస్తున్న డిఫాల్ట్ మిల్లుల పై చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. డిఫాల్ట్ మిల్లర్లు పాత సి.యం.ఆర్. ను క్లియర్ చేసి ప్రభుత్వం నుండి వడ్లు తీసుకోడానికి ముందుకు రావాలని, సి.యం.ఆర్ క్లియర్ చేసిన వారికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.మిల్లర్ల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వడ్లు మిల్లుకు రాకపోవడం వల్ల క్వింటాలుకు 67 కిలోలు రావాల్సిన బియ్యం 62 కిలోలు మాత్రమే వస్తుందని, తద్వారా మిల్లరు నష్టపోతున్నారని ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తెచ్చారు. స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఎఫ్. ఎ .క్యూ ప్రకారంగా వడ్లు రావడంలేదని మిల్లర్లు చెప్పడం సరికాదని, కొనుగోలు కేంద్రాలకు ఆధునిక పాడి క్లీనర్లు, ఎండబెట్టే యంత్రాలు, సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచి సరైన తేమ శాతం వచ్చాకే తూకం చేసి మిల్లులకు పంపించడ జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాకు మరికొన్ని పాడి క్లీనర్ లు, వాక్యూమ్ పాడి క్లీనర్ లు పంపించడం జరుగుతుందని, తడిచిన ధాన్యం సైతం యంత్రాల ద్వారా ఎండబెట్టి తాలు, చెత్త లేకుండా సరైన తేమతో కొనుగోలు చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందన్నారు. యంత్రాల ద్వారా వరి కోతలు చేసే సమయంలో 18 నుంచి 20 ఆర్పీఎం, గేర్ స్నాట్ బి1 లో ఉంచడం, బ్లోయర్ ఆన్ లో పెట్టుకొని వరి కోతలు చేసేవిధంగా చూడాలని, నిబంధనలు పాటించని హార్వెస్టర్ల పై కేసులు నమోదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.సమీక్షలు పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత 10 అవతారాల్లో ఏ రబీ లోనూ లేని విధంగా ఈసారి వనపర్తి జిల్లాలో అత్యధికంగా వరి పండిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి రూ. 571కోట్లు 39145 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం 415 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 253 కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు పూర్తి అయిందన్నారు. మరో 20 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉందని తెలియజేశారు. జిల్లాలో 184 మిల్లులకు గాను డిఫాల్ట్ మిల్లులు పోను కేవలం 77 మిల్లులకు మాత్రమే వడ్లు కేటాయించడం జరిగిందని అయినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ అమరేందర్, వనపర్తి సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం లు, జిల్లా అధికారులు, మిల్లర్లు, ఐ.కే.పి, పి. ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే మా అభిమతం.. సంక్షేమమే మా నినాదం

(మొదటి పేజీ తరువాయి)

మించిన బలమైన నాయకత్వం లేనే లేదు. కులగనన విషయంలో కాంగ్రెస్ మా క్రెడిట్ అని చెప్పుకోవడం సిగ్గుచేటు ట్రంప్ తన పంపు కొట్టుకోవడానికే సరిపోతాడు, ఈ దేశానికి బలమైన నాయకుడు మోదీ తప్ప మరెవ్వరు లేరు. సిగ్గు చేటు పెహల్గం దాడిని ప్రపంచమే మెచ్చుకుంటుంటే. కాంగ్రెస్ విమర్శించడం సిగ్గు చేటు. ట్రంప్ చెప్తే యుద్ధం ఆపేసారంట అనడం సరికాదు, పాకిస్తాన్ పై మన యుద్ధం చేయనేలేదు, కేవలం ఉగ్రవాద స్తావారాలపై దాడి చేసామంతే 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్లో అలాంటి పరిస్థితులు లేవు. కాశ్మీర్లో పర్యాటక అభివృద్ధి రెట్టింపు అయ్యింది. భారత దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొన్ని దేశాలు కుట్రలు పన్నుతున్నాయి. కార్యాచరణ ఇలా. దేశంలో 11 మోదీ పాలనపై కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాస్థాయిలో విస్తృత ప్రచారం జూన్ 6న అన్ని మండలాల్లో ఒకేస్థాయి కార్యశాలు జూన్ 9న జిల్లా స్థాయిలో ప్రెస్ మీట్ 10, 11 తేదీలో నియోజకవర్గాలలో ప్రెస్ కాన్ఫరెన్స్ ఆతర్వాత రోజు జిల్లా స్థాయిలో ప్రొఫొషన్ మీట్స్ , మేధావుల సదస్సులు నిర్వహించాలి. ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలి, వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలి. గ్రామ, నగరం, పంచాయతి పరిధిలలో రచ్చబండలు నిర్వహించాలి. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గస్థాయిలో మోదీ 11 ఏల్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించాలి. మై గవర్నమెంట్ ఆప్ లో ఈ ప్రోగ్రామ్స్ అన్నింటిని అప్ లోడ్ చేయాలి, చేయించాలి. ఆయుష్మాన్ భారత్ యోజనలో వయో వృద్ధుల వివరాలు నమోదు చేయించాలి. జిల్లా, నియెజకవర్గ స్థాయిలలో డిజిటల్ కాంపిటేషన్స్ నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శిలు డికె. స్నిగ్ధా రెడ్డి,రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ బండల వెంకట రాములు, అక్కల ఆరమాదేవి, జయలక్ష్మి,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ శిక్షణ కోసం ఆన్లైన్ లో దరఖాస్తులు ప్రారంభం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ఉపాధి మరియు శిక్షణ శాఖలో ఆగష్టు 2025 సెషన్ కొరకు ఎన్ సి వి టి ప్యాట్రన్ క్రింద వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ లో శిక్షణను పొందటానికి రాష్ట్రములో గవర్నమెంట్ మరియు ప్రైవేట్ ఐటిఐ లో అడ్మిషన్ కొరకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల కోసం ఆహ్వానించారు. ఆన్లైన్లో దరఖాస్తులు నిన్నటి నుండి ప్రారంభం అయ్యాయి. ఈ నెల 21 వరకు చివరి తేదిగా దరఖాస్తు చేయుటకు ప్రకటించారు. ఇతర వివరాల కొరకు సందర్శించవలసిన వెబ్ సైట్ https://iti.telangana.gov.in లో పొందాలని నారాయణపేట జిల్లా కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## లక్ష్యసాధన కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి, అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని, పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, సర్వే వివరాలు ప్రతి రోజూ సాయంత్రం తమకు పంపించాలని వారు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం ప్రతి మండలంలో సిమెంటు, ఇటుక, మేస్త్రీల రేట్లను పెంచకుండా ఉండేలా రేట్ల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో సరఫరా చేసిన ధరలకు మాత్రమే సిమెంటు ఇటుకలను సరఫరా చేయించాలని ఎక్కడైనా అధిక రేట్లకు సరఫరా చేస్తే కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు సరఫరా చేసే ఇసుకను తరలించేందుకు ప్రతి లబ్ధిదారుడికి నిర్మాణాల స్థాయిలకు అనుగుణంగా టోకెన్లు అందజేసి ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్వయంగా హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ ఇందిర ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించడంతో క్షేత్రస్థాయిలో ఇండ్ల నిర్మాణ ప్రక్రియ సత్ఫలితాల దిశగా ముందుకు పోతుంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి 5 లక్షల రూపాయలతోనే మంచి ఇంటిని నిర్మించుకోవచ్చు అని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పథకం ద్వారా గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఒక వరంగా మారిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి హౌసింగ్ సంగప్ప, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈలు, పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోని విద్యుత్ దీపాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో కేంద్రం నుండి సింగారం ప్రధాన రోడ్ల మధ్య డివైడర్ లో ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతోంది. గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థను అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యుత్ పోల్స్ ఒక్కొక్క విద్యుత్ పోల్ నేలకొరుగుతున్నాయి. రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలగపోవడం అక్కడక్కడ మోరయించిన వాటిని అధికారులు మరమ్మతులు చేయడం లేదని విద్యుత్ దీపాల సమస్యలను గాలికి వదిలేసారని వరుసగా ఒక్కొక్కటిగా చెడిపోయి చీకటిగా మయంగా మారి ప్రధాన రోడ్డు కనిపించగా రాత్రి వేళలో రోడ్ వెంబడి నడుచుకుంటూ వెళ్ళే వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని స్థానికులు అంటున్నారు. రహదారి విస్తరణలో భాగంగా ఏర్పడిన నేపథ్యంలో ప్రధాన రహదారి రోడ్డు అభివృద్ధి మధ్యలో దారి పొడవునా పోల్స్ నిర్మించారు. గత కొన్ని రోజుల క్రితం గాలి బాగా వీయడంతో కొన్ని పోల్స్ కూడా విరిగిపడ్డాయని స్థానికులు చెబుతున్నారు. వాటిని అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే అధికారులు విద్యుత్ దీపాల మరమ్మత్తులు చేపట్టి చెడిపోయిన వెలగని లైట్లను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని అలాగే నేలకొరిగిన స్తంభాల వాటిలో స్తంభాలు ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే జిల్లా కేంద్రానికి సమీపంలో పేరప్పళ్ళ గ్రామంలో కొన్ని నెల రోజులుగా విద్యుత్ స్తంభాలకు పగలు రాత్రి నిరంతరం విద్యుత్ దీపాలు వెలుగుతూ ఉన్నాయని మరికొన్ని స్తంభాలకు గత అసలు లైట్లే వెలగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మంజూరైన లబ్దిదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్, సాంకేతికతకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర కోరారు. మంగళవారం ఆమె రాజా పూర్ మండలం రంగా రెడ్డి గూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. కాగా రంగా రెడ్డి గూడ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 75 ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 13 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్లు,25 ఇండ్లు నిర్మాణంకు మార్కింగ్ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారు ఆంజనేయులు తో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో బేస్ మెంట్ నిర్మించారు అని కలెక్టర్ అడిగారు.547 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారుడు తెలిపారు. ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడిగారు.10 లక్షలు అవుతుందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్ ప్రకారం యూనిట్ కాస్ట్ లో గృహ నిర్మాణ శాఖ అధికారులు సూచించిన విధంగా ఇండ్లు నిర్మించుకోవాలని,ఎక్కువ ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇసుక సరఫరా గురించి తెలుసుకున్నారు.లబ్దిదారులకు కావలసిన ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని సూచించారు ఇండ్లు మంజూరు చేసిన లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునేలా అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవగాహన కలిగించాలని అన్నారు.కలెక్టర్ వెంట తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## సహాయ నిధి చెక్కులను అందజేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని. జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గట్టు, మల్దకల్ మండలాల లోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సరిత చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన పద్మమ్మ 56,000/- మద్దెలబండ డోలు ఆంజనేయులు 32,000/- గట్టు మండలం అరగిద్ద తలారి నర్సింహులు 44,000/- బస్వాపూరం సంగీత 30,500/- అంతంపల్లి తోలు జ్యోతి 10,500/- లింగాపురం సుకుమార్ 22,000/- ముచ్చోనిపల్లి పవిత్ర 20,000/- వీరేష్ 12,000/- మిట్టదొడ్డి సంకటి తిమ్మక్క 14,000/- మొత్తం 2,41,000/- రూపాయల చెక్కులను నియోజకవర్గ ఇంచార్జీ సరిత అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు,సీనియర్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు,మాచర్ల వెంకటస్వామి గౌడ్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,ధోని ఆంజనేయులు,సీసాలు వెంకట్ రెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్,అమరవాయి జాన్,అంతంపల్లి ఆంజనేయులు,ఉస్సేన్,నర్సింహులు,విశ్వనాథ గౌడ్, చంద్ర,లక్ష్మణ్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులు పకడ్బందిగా నిర్వహించాలి : కల్వకుర్తి ఆర్డీవో శ్రీను



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూసమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు పలను పకడ్బందిగా నిర్వహించాలని కల్వకుర్తి ఆర్డీవో శ్రీను అధికారులకు సూచించారు. మంగళవారం మండంలోని కమాల్ పూర్, శేరిఅప్పారెడ్డిపల్లి గ్రామాల్లో రెవెన్యూ నదస్సులను ఆర్డీవో శ్రీను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు ఏలాంటి భూసమస్యలున్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కమాల్ పూర్ లో 25, శేరిఅప్పారెడ్డిపల్లిలో 38 దరఖాస్తులు వచ్చాయని తహసీలాదర్ అద్దంకి సునిత తెలిపారు . కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, ఆర్ఐలు భరత్ కుమార్, రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ శ్రీను, సర్వేయర్ శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్లు రాజు, తరుణ్, సుమతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సీడ్ మినీకిట్స్ పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ యుని వర్సిటీ ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వరి రకం (%ఖచీవీ% 1638) 38 మరియు జొన్న 28 మినీకిట్స్ ఒక్కొక్క గ్రామానికి 3 చొప్పున జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదిక నందు పంపిణీ చేశారు. ఈ విత్తనాలు రైతులు మెళుకువలు పాటించి నాణ్యమైన విత్తనాలు పండించి వచ్చే సీజన్లో ఆయా గ్రామాలలో మిగతా రైతులకు అందించాలని డా. భరత్ భూషణ్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారు ఉత్తరయ్య మరియు వ్యవసాయ అధికారి కురుమయ్య, ఎ ఇ ఓ లు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మెంటేపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుందని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను జాయిన్ చేయాలని తల్లిదండ్రులను కోరారు ప్రైవేట్ పాఠశాలల వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అని ప్రభుత్వ బడిలో ఉచిత పుస్తకాలు ఉచిత దుస్తులు ఉచిత భోజనం ఉచిత విద్య అన్ని లభిస్తాయని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మెంటేపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ చిత్ర అవార్డును ఉపసంహరించు కోవాలి

### - ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్

**పాలమూరు మేజర్ న్యూస్ :** గద్దర్ స్మారక అవార్డు లో భాగంగా సమాజం లో వైషమ్యాలను పెంచే విధంగా ఉన్న రజాకార్ చిత్రానికి ఇచ్చిన అవార్డును వెంటనే ఉపసంహరించు కో వాలని ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ మంగళ వారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజాం పాలన లో చారిత్రాత్మక అంశాలను వక్రీ కరిస్తు మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా చిత్రాన్ని నిర్మించారని తెలిపారు. రజాకార్లు అంటే కేవలం ముస్లింలే అని గ్రామాల్లో నీ దొరల అకృత్యాలను ఎక్కడ ప్రస్తావన లేదని విస్నూర్ రామచంద్ర రెడ్డి జన్ను ప్రతరెడ్డి లకు వ్యతిరేకంగా అప్పటి తెలంగాణ యోధులు సాకలి ఐలమ్మ షేక్ బందగీల దొడ్డి కొమరయ్య చేసిన పోరాటాలు ఎక్కడ ప్రస్తావించ లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకొని అవార్డులు రద్దు చేయాలని కోరారు.

## రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోండి

### - ఏఎంసీ చైర్మన్ హరలింగం



**నవాబుపేట మేజర్ న్యూస్:** రైతులు తమకున్న భూ సమస్యలను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని మండల ఏఎంసి చైర్మన్ హరలింగం పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈనెల 3వ,తేదీ నుండి 19వ,తేదీ వరకు ఈ సదస్సులు జరుగుతాయి. తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక బృందం,డిటి సువర్ణ ఆధ్వర్యంలో మరొక బృందం,ఒక బృందం ఒక గ్రామంలో ఒకరోజు పూర్తిగా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటూ,భూ భారతి రెవిన్యూ సదస్సు ద్వారా క్షేత్రస్థాయిలో రైతుల భూ సమస్యలను తెలుసుకొని పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తారు. ఈనేపథ్యంలో మంగళవారం హజీలాపూర్,కొండాపూర్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సు ప్రారంభం కాగా,ఈ సదస్సుకు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం హాజరై మాట్లాడుతూ,మండల పరిధిలోని రైతులందరూ ఎలాంటి భూ సమస్య ఉన్న ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవచ్చని, అన్నారు. తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హజీలాపూర్ గ్రామం నుండి 17అర్జీలు,కొండాపూర్ గ్రామం నుండి 29అర్జీలు వచ్చినట్లు వీలైనంత త్వరగా ఈ అర్జీలను పరిశీలించి పరిష్కారం అయ్యేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,ఎంఆర్ఐ రామాంజనేయులు,ఆర్ఐ గాయత్రి,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రైతుల భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం అమలు,జిల్లాలో ఈ నెల20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సుల ప్రణాళిక, భూ రికార్డుల లోపాలకు సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం, జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుంచి ఈ నెల 19వ తేదీ వరకు నిర్వహించనున్న భూభారతి కింద రెవెన్యూ సదస్సుల్లో భాగంగా నాగర్‌కర్నూల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు చేపట్టగా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 19 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులతో తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలి

### - 2020 సంవత్సరంలోపు ఆన్‌లైన్ దరఖాస్తులు చేస్తున్న సాదా బైనమాలను పరిష్కరిస్తాం



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. వనపర్తి జిల్లాలో జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం పానగల్ మండలంలోని బండపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మాలో పూరించి అధికారులకు ఇవ్వాలని, అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారు. భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఆర్.ఐ ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

### - మండల వ్యవసాయ అధికారి గూండూరు అనిల్



**లింగాల, మేజర్‌న్యూస్:** విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల వ్యవసాయ అధికారి గుం గుండూరు అనిల్ అన్నారు. మంగళవారం లింగాల రైతు వేదికలో నాణ్యమైన విత్తనం %-% రైతన్నకు నేస్తం పై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డాక్టర్ అఫిఫా జహాన్, మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్ సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి గారు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం విత్తనం - రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి క్షేత్రస్థాయిలో అమలుకై చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని రైతులు వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చని సూచించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుందన్నారు. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు విస్తరణ అధికారులు రవి ,భరత్ కుమార్, శివానంద్, సురేందర్ రెడ్డి,సుప్రజ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వంటన్న పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎంఈఓకి వినతి పత్రం ఇవ్వడం కొరకు వెళితే ఎమ్మార్సీ కార్యాలయానికి తాళం ఉండగా విద్యాశాఖ అధికారికి లేకపోవడంతో ఎంఈఓ కుర్చీకి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి పిలుపులో భాగంగా 12వ తేది నుండి పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పాఠశాలలో మౌలికవసతుల ఏర్పాటు చేయాలని కోరుతూ. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం ఎం ఆర్ సి ఆఫీస్ కి ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి వెళ్లడం జరిగిందని అందులో భాగంగా ఆఫీస్ తాళం ఉండడంతో ఆఫీసు ఒక గేటుకు మరియు ఎంఈఓ కుర్చీకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. మండలం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, స్కూల్ దుస్తువులు, సరిపడా మూత్ర శాలలు, మరుగుదొడ్లు, అదేవిధంగా, సరిపడా ఉపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, మరియు తదితర అనేక సమస్యలు పరిష్కరించే విధంగా తమరి ద్వారా ప్రభుత్వాన్నీ కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ అచంపేట్ నియోజకవర్గ సమితి సభ్యులు శివప్రసాద్, అరవింద్, అమ్మూరి, అనిల్, ఎం అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యేలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ సదస్సులో మంగళవారం అచ్చంపేట మండలం పులిజాల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు అధికారులు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి ద్వారా రైతుల యొక్క భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని, ఎంపీ, ఎమ్మెల్యే తెలియజేశారు. భూభారతి కార్యక్రమంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ద్వారా రైతులు ప్రజలు భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులో రెవెన్యూ శాఖ అధికారులకు కలిసి ఫిర్యాదు చేసుకోవచ్చని తెలియజేశారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని తహసిల్దార్ సిహెచ్ రవికుమార్ అన్నారు. అల్లిపూర్, ధర్మాపూర్, బోయాపూర్ గ్రామాల్లో మంగళవారం భూభారతి చట్టం రెవిన్యూ సదస్సులను నిర్వహించారు. తహసిల్దార్ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతా యన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ కీలకంగా మారిందని చెప్పారు. అన్యాయం జరిగితే ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ స్థాయిల్లోనూ అప్పిలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో కల్పించారని వివరించారు. భూభారతి చట్టం రావడం వల్ల రైతుల సమస్యలు పరిష్కారం త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బుధవారం గంగారం గుడ్ల నర్వ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు వివరించారు. సదస్సులో పిఎసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, దాసర్ల సైదులు, వెంకటస్వామి రెవిన్యూ సిబ్బంది భారతి భాయ్ రేఖ తేజస్విని రాఘవేందర్ నిరంజన్ బాలరాజ్ అరుణ మాధవి రమేష్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కర్వేనలో ఘనంగా బోనాల వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని కర్వేన గ్రామంలో మంగళవారం నాడు బోనాల పండుగ ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయాల వద్దకి ర్యాలీగా వచ్చి నైవేద్యం సమర్పించారు. గ్రామ దేవతలు పెద్దమ్మ, మైసమ్మ,గజ్జలమ్మ గుడి దగ్గర చిన్నారులు, యువకులు, ఆడపడుచులు బొడ్డెమ్మలు వేస్తూ, నృత్యాలతో అలరించారు. గ్రామస్తులకు నాయకులు శివరాములు, సాయిరెడ్డి, ఆనంద్ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## యోగతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యం : డా. గాయత్రి



**చారకొండ, మేజర్ న్యూస్ :** యోగతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, పీమెచ్సి వైద్యాధికారి డాక్టర్ సృజన అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం జూన్ 21 దశాబ్ది వేడుకల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్ఎస్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు యోగవాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు యోగలో భాగస్వామ్యం కావాలని అన్నారు. యోగతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్డీవీ చారి, మేషక్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, యోగ ఇన్సక్టర్లు సునంద, మల్లేష్, దేవేందర్, కవిత, బిచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనంతోనే రైతన్నకు నేస్తం

### - జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనాలపై అవగాహన

### - మండల వ్యవసాయ అధికారి సైదులు యాదవ్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందనీ మండల వ్యవసాయ అధికారి సైదులు యాదవ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల కేంద్రంలో నీ రైతు వేదికలో విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. శ్రీధర్ శాస్త్రవేత్త ప్రాంతీయ వరి పరిశోధన స్థానం, పాలెం సైదులు యాదవ్, వ్యవసాయ అధికారి పెద్దమందడి మండలము ఏఎంసి వైస్ ఛైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి పెద్దమందడి సహకార సంఘ ఛైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొన్నారు. మరియు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుంది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి. ఈ పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మరియు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు.

## ముగిసిన ఆంజనేయ,బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవ వేడుకలు



**లింగాల,మేజర్ న్యూస్ :** గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని దారారం గ్రామంలో బోనమెత్తిన మహిళలు పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి బోనాల పండగను అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. గ్రామంలో నూతన ఆలయంలో ఆంజనేయ విగ్రహం తదితర దేవతామూర్తుల విగ్రహాలు అదేవిధంగా బొడ్రాయి ప్రతిష్టాపన మూడవ వార్షికోత్సవ వేడుకలు బోనాల ఉత్సవాలతో ఘనంగా ముగిసాయి. ఈ వేడుకలకు బంధుమిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామంలో మహిళలు, యువతులు అందంగా అలంకరించిన బోనాల కుండలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా బొడ్రాయి వద్ద ప్రదర్శన చేసి పూజలు చేసుకున్న అనంతరం పోచమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జమటిక నాధులు, డప్పు చప్పుళ్ల నడుమ శక్తి పూజారి బైండ్ల చంద్ర కంటి గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శించిన ఆటపాటలు, సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు భక్తి గీతాల మధ్య ప్రధాన వీధుల గుండా సాగిన బోనాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని భక్తులు పోచమ్మ అమ్మవారిని వేడుకుంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. మాజీ సర్పంచ్ కవిత శ్రీనివాసులు,అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విత్తన స్వయం సమృద్ధిని సాధించాలి



**వంగూరుమేజర్ న్యూస్.** గ్రామాలలో రైతులు విత్తన స్వయం సమృద్ధిని సాధించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవే త్త డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పంటసాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి ఇట్టి కార్యక్రమా న్ని విస్తృతంగా అమలు పరచడంలో భాగంగా ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాలు వాడినప్పుడు దిగుబడులు పది నుండి పదిహేను శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకసారి రైతులు నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధనా స్థానం ద్వారా సేకరించి కొన్ని సాగు సాంకేతిక తలను పాటిస్తే అదే విత్తనాన్ని రెండు నుండి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు నుండి అయిదుగురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుందన్నారు. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయని తెలిపారు. ఈ పథకాన్ని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో ఈ నెల రెండవ తేదీన సీఎం చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడిందన్నారు. విత్తన సాంకేతికను గ్రామస్థాయికి తీసుకెళ్లడం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామం లోని రైతులు విత్తన స్వ యం సమృద్ధిని సాధించడమే కాక తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఇదే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారు లు రైతులు పాల్గొన్నారు.

# విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

### - మండల వ్యవసాయ అధికారి నర్మద



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల వ్యవసాయ అధికారి నర్మద అన్నారు. మంగళవారం తెలకపల్లి రైతు వేదికలో నాణ్యమైన విత్తనం %-% రైతన్నకు నేస్తం పై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డాక్టర్ అర్చన మండల వ్యవసాయ అధికారి నర్మద రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం విత్తనం - రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి క్షేత్రస్థాయిలో అమలుకై చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని రైతులు వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చని సూచించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుందన్నారు. విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు విస్తరణ అధికారులు నవీన్ కుమార్ రెడ్డి రవి ,భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ లో జిల్లాకు పతకాలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్ కేసర్ లో గత నెల 31 నుంచి ఈనెల 1వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ లో జిల్లా విద్యార్థులు ప్రతిభా చాటి పతకాలు సాధించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ మాస్టర్ సురేందర్ బాబు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో అభినందించారు. ఈ సందర్భంగా సురేందర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో విద్యార్థులు ఎండి.రేహాన్ బాబా, ప్రన్షు వెండి పతకాలు, జానీతా ప్రిన్సి, పవిత్ర, రోషిని, అమల శ్రీ,, ధర్మతేజ్, అస్మిత్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండో క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. సాయిలు, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు వర్షిని, లిఖిత్, గాయత్రి, కీర్తి పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ముఖ చిత్రం గుర్తింపు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భార్యభర్తల ముఖ చిత్రాలను మహబూబ్ నగర్ ఆర్టీసీ క్లీనిక్ లోని కంప్యూటర్ లో నిక్షిప్తం చేసే కార్యక్రమం మంగళవారం నుండి మొదలైందని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు తెలిపారు. రిటైర్మెంట్ సమయంలో వైద్య చికిత్సల నిమిత్తం డబ్బు కట్టిన విశ్రాంత ఉద్యోగుల భార్యభర్తల ముఖ చిత్రాలను తప్పనిసరిగా కంప్యూటర్ లో నిక్షిప్తం చేయాల్సి ఉంటుందని, ఇందుకు తమ పేరు,స్టాఫ్ నెంబర్,డిసిగ్నేషన్,యూనిట్ పేరు, ఆధార్ కార్డు,పుట్టిన తేది, రిటైర్మెంట్ తేది,అడ్రస్,తమ మోబైల్ నెంబర్, భార్య ఫోన్ నెంబర్ వివరాలతో పని దినాల్లో ఆర్టీసీ క్లీనిక్ కు వెళ్ళాలని ఆయన తెలిపారు.ఇందుకు సహకరించిన ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్ కు, డాక్టర్ సుజాత కు రాజసింహుడు కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేటెడ్ పోస్టులు అగ్రవర్ణాలకేనా

### బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్



**మాగనూర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో నామిటేడ్ పోస్టులన్నీ అగ్రవర్ణాలకి కట్టబెడుతున్నారని బిసి జాగృతి సేన ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆరోపించారు . తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగారడం లేదని బీసీలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నామిటెడ్ పోస్టులో బీసీలను భర్తీ చేసి చూపించాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర సమాచార కమిషనర్ నియామకాల్లో సామాజిక న్యాయం పూర్తిగా కొ రవడిందని అన్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా బీసీలకు అవకాశం ఇవ్వకుండా అగ్రకులాలకే కమిషనర్ పదవులను కట్టబెడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో మొత్తం 10 సమాచార కమిషనర్ పదవుల్లో ఇప్పటివరకు 7 పదవులు భర్తీ చేయగా అందులో ఒక బీసీ అభ్యర్థి కూడా అవకాశం దక్కలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన ద్వారా బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీలు అమలు కావడం లేదని విమర్శించారు.

## కల్వర్ట్ లు బాగుచేయాలనీ ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం నాయకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ధన్వాడ చింతలపూడి నరసింహ ఇంటి దగ్గర డ్రైనేజీ పడిపోయినందున బిజెపి మండల శాఖ రాస్తారోకో చేయడం అయినది రాష్ట్ర కాంగ్రెస్ పరిపాలన లో గ్రామాలన్నీ కుంటుపడిపోయింది స్థానిక ఎమ్మెల్యేలు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని లేనియెడల బిజెపి మండల శాఖ పెద్ద ఎత్తున రాస్తారోగా చేస్తారు. ఇట్టి కార్యక్రమంలో కురుమల్లయ్య మాజీ ఎంపిటిసి, కెంచే సురేందర్, చీరాల విష్ణు వర్ధన్ రెడ్డి, శివరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రేపు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- ఆక్సిజన్ ఇచ్చే చెట్లను పెంపొందించుకోవడంలో మనందరి బాధ్యత...**

**- పర్యావరణ పరిరక్షణకు ఏం చేయాలి.?**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచమంతటా జూన్ 5 న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు యూరప్ లో ఏర్పడిన సాంస్కృతిక పునరుజ్జీవం వచ్చిన పారిశ్రామిక విప్లవంతో విపర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడనున్నదిక పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రస్తుత ప్రాణకోటికి సవాలుగా ఉంది. అందులకు అవసరమైన ఆక్సిజన్ ఇచ్చే చెట్లను పెంపొందించుకోవడం లో మన అందరి బాధ్యత. పర్యావరణ వనరులను కాపాడటం. పర్యావరణ సంరక్షణకు అనుకూల పద్ధతులను ప్రోత్సహించడం ఈ రోజు యొక్క లక్ష్యం. ఇందులో భాగంగా చెట్లను నాటడం, వ్యర్థాలను తగ్గించడం లేదా పునరుత్పాదక శక్తిని అందించడం వంటివి ప్రారంభించాలి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణ అభివృద్ధిపై అవగాహనను పెంచుతుంది. మొదటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని1974లో నిర్వహించారు. పర్యావరణ ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, వాటి వల్ల కలిగే నష్టాన్ని ఎలా నివారించవచ్చనే లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పర్యావరణ పరిరక్షణ అనేది మన పిల్లలకు, భవిష్యత్తు తరాలకు చాలాఅవసరం. మానవులకు, పర్యావరణానికి మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అప్పుడే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారు. 1972 సంవత్సరంలో, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ పర్యావరణంపై స్టాక్‌హోమ్ కాన్ఫరెన్స్ సందర్భంగా జూన్ 5ని ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించారు. మొదటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని1973లో “ఒకే భూమి” అనే థీమ్‌తో జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఒక థీమ్‌తో జరుపుకుంటారు. ఈ సంవత్సరం థీమ్ ‘భూ పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువు స్థితిస్థాపకత’. 2023లో ఈ దినోత్సవాన్ని ‘బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్’ అనే థీమ్‌తో జరుపుకున్నారు. జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి మరో పేరు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని వనమహోత్సవం అని కూడా అంటారు. నానాటికీ పెరిగిపోతున్న కాలుష్యం మనుషులకే కాదు మన ప్రకృతికి కూడా ప్రమాదకరం. ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన ప్రకృతి మానవ జీవితానికి ఆధారం. ప్రకృతి మనకు జీవించడానికి అవసరమైన అన్ని వనరులను అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో పర్యావరణానికి ముప్పువాటిల్లితే మన జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. కాలుష్యం, వాతావరంలో మార్పుల నుండి ప్రకృతిని రక్షించే లక్ష్యంతో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించారు. పరిశుభ్రత ప్రచారాలు, చెట్ల పెంపకం, ఇంధన పొదుపు వంటి చర్యలను అనుసరించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా మనం పెద్ద ఎత్తున సహకారం అందించవచ్చు. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏమి చేయాలంటే.. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. మనం ఇంట్లో ఉన్నా, పనిలో ఉన్నా చిన్నచిన్న చర్యలు తీసుకుంటే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు. పర్యావరణాన్ని పరిరక్షించడం భవిష్యత్తును రక్షిస్తుంది. ఈ రోజు మనం పర్యావరణాన్ని రక్షించకపోతే, భవిష్యత్ తరాలు దాని పరిణామాలను అనుభవించవచ్చు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి సమిష్టి కృషి అవసరం. ప్రభుత్వాలు, పరిశ్రమలు మరియు ప్రజలు కలిసి పనిచేయాలి. పర్యావరణ పరిరక్షణకు ఏం చేయాలి? విద్యుత్ వినియోగాన్ని తగ్గించండి. ఎల్ ఇ డి బల్బులను ఉపయోగించండి. అవసరం లేనప్పుడు ఉపకరణాలను ఆఫ్ చేయండి. నీటిని దుర్వినియోగం చేయవద్దు. ఎక్కడైనా లీకేజీ ఉంటే సరి చేయండి. ఇది కాకుండా వర్షం నీటిని సేకరించండి. వ్యర్థాలు, రీసైకిల్, కంపోస్ట్ తగ్గించండి. ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించండి. ప్రజా రవాణా, సైక్లింగ్ లేదా నడకను ఎంచుకోండి. మన పర్యావరణానికి చెట్లు చాలా ముఖ్యమైనవి. అవి ఆక్సిజన్‌ను అందిస్తాయి. కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహిస్తాయి. పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఉపయోగించండి. పర్యావరణానికి తక్కువ హాని కలిగించే ఉత్పత్తులను ఉపయోగించండి. పర్యావరణం ప్రాముఖ్యత గురించి మీ కుటుంబం, స్నేహితులు, సమాజానికి తెలియజేయండి.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే...

**- స్కూల్ కాంపౌండ్ వాళ్లకు 13 లక్షలు మంజూరు - డాక్టర్ వాకిటి శ్రీహరి**




**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో మంగళవారం రోజు రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు నర్వ మండలానికి మాత్రమే 452 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అంటే నాలుగు కోట్ల 52 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు. నేను ఈ సభ ముఖంగా చాలెంజ్ విసురుతున్న ఈ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ మరియు సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు ఇప్పటివరకు ఎవరికైనా ఒక్క రూపాయి ఇచ్చినట్లు ఉంటే చెప్పండి వారిని ఇప్పుడే బయటికి పంపిస్తా అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం యాంకీ గ్రామంలో ఈ స్కూల్ కాంపౌండ్ వాల్ కు 9 లక్షల రూపాయలు, నాగిరెడ్డిపల్లి స్కూల్ కాంపౌండ్ వాల్ కు 4 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా శాంక్షన్ అయినా స్కూల్ కాంపౌండ్ వాళ్లకు భూమి పూజ చేయడం జరిగింది అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యే కు వినవించగా, అందుకుగాను ఎమ్మెల్యే సంకూలంగా స్పందించి అట్టి సమస్యలు త్వరలోనే తీర్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ పి.మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరనప్ప, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, వివేక వర్ధన్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మహేష్, అంజి రెడ్డి, అయ్యాపు రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నర్వ మండల యూత్ అధ్యక్షులు అశోక్ గౌడ్,మూర్తి, నరసింహ ,కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి తో నే భూ సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి రెవెన్యూ చట్టం ఎంతో దోహదపడుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.మంగళవారం భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని ఎదలాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవిన్యూ చట్టం ధరణి ద్వారా రైతులు ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నారని ,గత కెసిఆర్ ప్రభుత్వం ధరణి ద్వారా వారి కుటుంబ భూములను కాపాడుకునేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజలకు ఉపయోగపడే చట్టాలను తీసుకురావడంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.అధికారం లోకి రాగానే ధరణి రద్దుచేసి భూభారతి చట్టాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ఈ భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆయన తెలిపారు.ఆయా గ్రామాల్లోని రైతులు తమ భూ సమస్యలను ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగకుండా రైతుల వద్దకే ప్రజాపాలన అనే నినాదంతో ప్రతిరోజు ఆయా గ్రామాలలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసి ఆ గ్రామంలోని రైతుల కు సంబంధించిన భూ సమస్యలను అక్కడే అధికారులు పరిష్కారం చూపుతారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ రెవెన్యూ సదస్సుకు భూ సమస్యల గాను నాలుగు దరఖాస్తులు రావడం జరిగిందని తహసిల్దార్ ఎల్లన్న తెలిపారు.మూడిటిని పరిష్కరించి ఒకటి రిజెక్ట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాణ్యమైన విత్తనంతో అధిక దిగుబడి రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందిస్తే అధిక దిగుబడి సాధించుకుంటారని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఎదలపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆదర్శ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేశారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆ దిశగా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు.రైతు బాగుంటే దేశం బాగుంటుందన్న నినాదంతో రైతు సంక్షేమానికి అధిక నిధులు కేటాయిస్తూ రైతు బిడ్డ అయిన రేవంత్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు.నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ముగ్గురు ఆదర్శ రైతులకు చొప్పున మండలంలోని 51 మంది ఆదర్శ రైతులకు వరి, కంది, జొన్న విత్తనాల బస్తాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి ,వ్యవసాయ శాస్త్రవేత్త నలిని, ఏవో రాజేష్ కన్నా, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉషన్న గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్, గంజి బాలరాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు అచ్చంపేట ఆర్డీఓ కే మాధవి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి 17 వరకు రెవెన్యూ సదస్సులో భాగంగా మొదటి రోజు తాసిల్దారు ప్రమీల గారు పెన్నిమెళ్ళ గ్రామంలో మరియు ఉప తాసిల్దార్ పరుష నాయక్ ఆధ్వర్యంలో ఉప్పరిపల్లి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఉప్పరపల్లి రెవెన్యూ సదస్సును అచ్చంపేట ఆర్డీఓ కే మాధవి గారు సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకుని రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల, డిప్యూటీ తాసిల్దార్ పరుశు నాయక్ ,మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

## విత్తన స్వయం సమృద్ధిని సాధించాలి : పాలెం శాస్త్రవేత్తలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లి విత్తన స్వయం సమృద్ధిని సాధించాలి అని ఆర్ ఏ ఆర్ ఎస్ పాలెం శాస్త్రవేత్తలు కే శ్రీధర్ విజయలక్ష్మిలు సూచించారు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనం -రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని గోపాలపేట ఏదుల మండలాల రైతులకు పలు సూచనలు చేశారు ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినప్పుడు దిగుబడులు దాదాపు 15 నుండి 15% వరకు పెరిగి అవకాశం ఉందని రైతులకు తెలిపారు రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా సేకరించి కొన్ని సాగు సాంకేతికతను పాటిస్తే అదేవిధంగా రెండు మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని తెలిపారు ఈ పథకం ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ఇద్దరు నుండి ముగ్గురు రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనాలను అందించబడుతుందని తెలిపారు విత్తన సాంకేతికతను గ్రామస్థా యికి తీసుకెళ్లడం ద్వారా రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక రాష్ట్రంలో విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంగా మారుతుందని తెలిపారు రెండు మండలాల రైతులకు విత్తన కిట్లు అందించినట్లు తెలిపారు ఏవో కరుణశ్రీ ఏఈవోలు పాల్గొన్నారు

## విత్తన స్వయం సమృద్ధి దిశగా తెలంగాణ : వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాధిక



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రానున్న రెండు నుండి మూడు సంవత్సరాల్లో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రాధిక అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం-రైతన్నకునేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల పరిధిలోని 25 రెవిన్యూ గ్రామాలలో గల రైతులను ఎంపిక చేసి వారికి వరి(ఆర్ఎన్ఆర్-15048), పాలెంపచ్చ జొన్నలు(పివిపిఎస్-2), కందులు(ఆశా) రకం విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఏఓ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ రానున్న రెండు మూడు సంవత్సరాలలో మన అందించిన ఈ విత్తనాలను రైతులు ఉత్పత్తి చేసి ఆ విత్తనాలను తిరిగి ఆయా గ్రామాలలో అవసరమైన రైతులకు పంటల ఉత్పత్తికై మనమే విత్తనాలను తయారు చేసే కార్యక్రమమే"నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం"అని దీనివల్ల రైతులకు నాణ్యమైన విత్తనాలను మనమే స్వయంగా తయారు చేసుకుని,అధిక దిగుబడి కలిగిన పంటలను పండించడానికి చక్కటి కార్యక్రమమని అన్నారు.ఈ కార్యక్రమానికి మండల ఏఎంసీ ఛైర్మన్ హరలింగం,ఏఎంసి వైస్ ఛైర్మన్ తులసి రామ్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,టిపిసిసి ప్రతినిధి జహీర్ అఖ్తర్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నవాజ్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్,కామారం మాజీ సర్పంచ్ గోపాల్,శ్రీహరి హాజరై రైతులకు విత్తనాలను అందించారు.

# అన్నదాతలు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## - వనపర్తి జిల్లాలో పర్యటించిన పౌరసరఫరాల ముఖ్య కార్యదర్శి డి.ఎస్ చౌహాన్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తొలిసారి అత్యాధునిక యంత్రాలను ఉపయోగించి నాణ్యమైన వడ్లు సేకరించడం జరుగుతుందని పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ తెలియజేశారు. మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సెక్రెటరీ డి.ఎస్ చౌహాన్ వనపర్తి జిల్లాలో పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి పానగల్ మండలంలోని వెంగళాయ పల్లి, తెల్లరాళ్ళ పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మీడియాతో మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ఒకసారి కొనుగోలు కేంద్రానికి చేరుకున్న తర్వాత పూర్తి బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. తెలంగాణ చరిత్రలో తొలిసారి నాణ్యమైన వడ్లు సేకరించేందుకు వ్యాక్యూం పాడి క్లీనర్లు కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. యంత్రాల ద్వారా చెత్త, తాలు, మట్టిని వేరు చేసి నాణ్యమైన వడ్లు వస్తుందని, తేమ శాతం సైతం తగ్గిస్తుందన్నారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం రైతులకు అండగా ఉండి మొత్తం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన వడ్లు మిల్లులకు ఇస్తే ఒక్క గ్రాము తరుగు చేస్తే తనకు ఫిర్యాదు చేయాలని రైతులకు భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్ తదితరులు ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట ఉన్నారు.

# రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు

## - మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజు



**చారకొండ: మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకొంటుందని మండల వ్యవసాయశాఖ అధికారిని తనూజరాజు అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ప్రోపేసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనిర్సిటీ వ్యవసాయ శాఖ ద్వారా మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు ( కేఎన్ఎం-1638 ) రకం వడ్లు 10 కేజీల బ్యాగులు రెండు, పాలెం పచ్చ జొన్న (పీవైపీఎస్-2) రకం 3 కేజీల బ్యాగు ఒకటి చొప్పున ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మండలం వ్యవసాయ శాఖ అధికారి తనూజరాజు మాట్లాడుతూ విత్తనాభివృద్ధి కోసం ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులను ఎంపిక చేసి రైతు స్థాయిలోనే వారి పొలాల్లో విత్తనోత్పత్తి చేసి అదే గ్రామంలో మిగత రైతులు తదువరి యాసంగి సీజన్లో నాణ్యమైన విత్తనాన్ని పంపిణీ చేసేందుకు తోడ్పడుతుందని దీంతో కల్తీ జరుగకుండా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు సాగుచేస్తే అధిక దిగుబడులు పొందేందుకు అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఆరఐ సీనియర్ శాస్త్రవేత్త మహదేవప్ప, వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ, అనూష,మహేశ్వరి, పీఏసీఎస్ డైరక్టర్ జగన్ మోహన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, పీఏసీఎస్ సీఈవో వెంకటయ్య, నర్సింహారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం ఎర్రజెండా అండ : సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కేశవులు గౌడ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కేశవులు గౌడ్ అన్నారు తెల్కపల్లి మండలంలోని గట్టు నెల్లికుదురు గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం జరిగింది. ఈ శాఖ సమావేశానికి తెల్కపల్లి మండల సిపిఐ కార్యదర్శి వేనేపల్లి రవీందర్ అధ్యక్షత వహించారుఏర్పాటుచేసిన మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తూ నియంత పాలన సాగిస్తున్నాను నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజల నాడ్డి వీరుస్తుందన్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కేశవులు గౌడ్ గారు మాట్లాడుతూ భారతదేశ పౌరులైన మావోయిస్టులు మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కంగారు పేరుతో బూటకపు ఎన్కౌంటర్లో చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేరారని మండిపడ్డారు వెంటనే బిజెపి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కంగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అహమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి వాడుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుకై సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ తెలకపల్లి సిపిఐ మండల కార్యదర్శి వేనెపల్లి రవీందర్ గట్టు నెల్లికుదురు సిపిఐ నూతన కార్యదర్శి బాలకృష్ణ గ్రామ సహకార దర్శి లింగస్వామి కోశాధికారి కన్నయ్య మరియు మాజీ సర్పంచ్ రేవతమ్మ బాలమ్మ కుమార స్వామి గౌడ్ నాగయ్య సువర్ణ తదితరులు పాల్గొన్నారు

# బడా పెట్టుబడి దారుల చేతుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలుబొమ్మ

## - ఏం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సిపిఐ నాగర్‌కర్నూల్ పట్టణ శాఖ సమావేశం మంగళవారం కొట్ర శేఖర్ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం బాల నరసింహ, హాజరై మాట్లాడుతూ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేయాలి, పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఊదలగొట్టే ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను భ్రమలలో ముంచి మేము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తామని పలు రాజకీయ పార్టీలు పగల్బబాలు పలుకుతున్నాయి, కానీ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు పూర్తయిన వివిధ బూర్జువ పార్టీ లు ప్రజలకు కనీస అవసరాలు, ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ నిర్మూలన, ఉద్యోగాలు ప్రభుత్వాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు, ప్రతి పార్టీ ఎన్నికలు వచ్చేసరికి మమ్మల్ని అధికారంలోకి తెస్తే మీ బతుకులు మారుస్తాను నిరుద్యోగ యువతకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ ఇచ్చి ఆదుకుంటాను ప్రతి రాజకీయ పార్టీ అధికారంలోకి రాకముందు చెప్పే మాటలు తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారు అని ఆయన అన్నారు, ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ పెట్టుదారి పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా అప్పజెప్పడంజరిగింది, అధికారంలోకి రాకముందు పేదలకు న్యాయం చేస్తామని చెప్పడం తప్ప చేసేది, చేసేది లేదు, బడా పారిశ్రామిక వేత్తలకు లక్షల కోట్ల రూపాయలను మాపి చేయడం జరిగింది, ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయమంటే ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటదని సాక్షాత్తు భారత ప్రధాని నరేంద్ర మోడీ అనడం రైతులపై ప్రేమ ఎంత ఉందో దేశ ప్రజలు గమనించగలరని అన్నారు, ఈ కార్యక్ర లో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ మాట్లాడుతూ సిపిఐ పోరాటాల ఫలితంగా నాగర్కర్నూల్ పట్టణంలో ఇండ్ల స్థలాలు లేనటువంటి వందలాది మందికి ఇళ్ల స్థలాలు బస్ డిపో ఏర్పడదని ఫుట్పాత్ వ్యాపారస్తులకు రక్షణ కల్పించడం జరిగిందని అన్నారు ప్రజా సమస్యలు ఎక్కడున్నా సిపిఐ కార్యకర్తలు వాటిని తీసుకొని పట్టుదలతో పోరాటాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి మర్యాద వెంకటయ్య పట్టణ కార్యదర్శి గోపి చారి పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి నాయకులు నర్సాపల్లిఆనందు సుధాకర్ ఆంజనేయులు జమీర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎంపి మల్లు రవిని సత్కారించిన సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ ఎం పి మల్లు రవి ఇటీవలే టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా నియామితులైన సందర్భంగా ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్ మంగళవారం నాడు క్యాంపు కార్యాలయంలో మల్లు రవి కి శాలువా కప్పి సన్మానం చేసి, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం మండలంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమల గురించి ఆయనతో చర్చించి నట్లు, వాటికీ మల్లు రవి సహాయ సహకారం అందిస్తమ్మన్నారని అందుకు ఆయనకు ధన్యవాదములు తెలిపినట్లు రఘు యాదవ్ చెప్పారు.

## బాధితురాలికి సెల్ఫోన్ అప్పగింత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన మహేశ్వరి సెల్ఫోన్ పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితురాలికి అందజేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మహేశ్వరి ఏప్రిల్ నెలలో మార్కెట్ రోజు తన సెల్ ఫోను పోగొట్టుకోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు మంగళవారం రోజు అందజేసినట్లు ఎస్సై తెలిపారు

## విద్యుత్ ఘాతంతో గుడిసె దగ్ధం


### బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య



**లింగాల మేజర్ న్యూస్:** విద్యుత్ ఘాతంతో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల గుడిసె దగ్దమై 50వేల ఆస్తి నష్టం జరిగిన సంఘటన అంబటిపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. బాధితుడు పూర్ణ కంటి దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం అంబటిపల్లి గ్రామంలోని ఒకటో వార్డు (పాత గేరి) పూరి గుడిసెలో నివాసముంటున్న పూర్ణ కంటి దేవయ్య వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి భార్య ,కూతురుతో కలిసి పొలానికి వెళ్ళాడు. షార్ట్ సర్క్యూట్ వల్ల గుడిసె అగ్నికి ఆహుతి కాగా అందులో వంట సామాగ్రి ,బట్టలు, తిండి గింజలు, వ్యవసాయ సామాగ్రి, వ్యవసాయ పనుల కోసం ఉంచుకున్న డబ్బులు పూర్తిగా అగ్నిప్రమాదంలో దగ్ధం కాగా సుమారు 50 వేల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. నివాసముంటున్న గుడిసె కాలిపోవడం వల్ల తమ కుటుంబ వీధిన పడిందని ప్రభుత్వము ఆదుకోవాలని కోరుతూ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య సందర్శించి బాధితుడికి పరామర్శించారు. ఉన్న గుడిసె కాలిపోయి నిరాశ్రయులైన పూర్ణ కంటి దేవయ్య కుటుంబాన్ని ఆదుకుంటూ వెంటనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే చూడాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో దేవయ్య పేరు ఉందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తూ తొందరగా ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శిలకు విషజ్వరాల పై అవగాహన



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో మంగళవారం విష జ్వరాల పై స్థానిక మండల పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అధికారి గీతాంజలి అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిలకు పి.హెచ్.సి మిడ్జిల్ డాక్టర్ శివ కాంత్ అవగాహన కల్పించడం జరిగింది. రాబోయే వర్ష కాలం నుంచి ప్రజలకి రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవలని, పరిసరాల పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలి. అనారోగ్యనికి గురి అయ్యినవారు, స్థానిక వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారాని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి గీతాంజలి, సి.హెచ్.ఓ అయ్యుబు ఖాన్ ,సూపర్ వైజర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, దేవయ్య ,జంగయ్య, పంచాయతీ కార్యదర్శిలు, అధికారులు పాల్గొన్నారు.

## ఈద్గా శుభ్రతకు చర్యలు

### మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత



**జడ్చర్ల మేజర్న్యూస్:** ముస్లింల ప్రధాన పర్వదినం బక్రీద్ ను పురస్కరించుకొని జడ్చర్ల పురపాలక పరిధిలోని పాత బజార్ ఈద్గా పరిసరాలను (భూరెడ్డిపల్లిరోడ్డు) మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించేందుకు చర్యలు చేపట్టినట్లు జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత తెలిపారు. మంగళవారం ఆమె స్థానికంగా ఉండి ఈద్గా చుట్టుపక్కల కంప చెట్లను తొలగింపజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలతతో పాటు కమిషనర్ లక్ష్మారెడ్డి దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాగేష్, ఏఈ గాయత్రి, నాయకులు కోనేటి నరసింహులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా రైతు భూ సమస్యలు పరిష్కారం

### - తాహశీసిల్దార్ రాజ గణేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతుల భూ సమస్యలు భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తా హసీల్దార్ రాజ గణేష్ తెలిపారు. మండలంలో ఉన్న చందాపూర్ గ్రామపంచాయతీలోని భూభారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తా హశీల్దార్ మాట్లాడుతూ, భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలియజేశారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరు పాజీ, రెవిన్యూ సిబ్బంది గౌరీ శంకర్, సాయి సురేష్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు అందజేత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్య క్రమంలో భాగంగా జడ్చర్ల మండల పరిధిలోని మల్లెబోయినపల్లి రైతు వేదికలో రైతులకు మంగళవారం నాణ్యమైన విత్తనాలను అందించారు. ఒక్కో రైతుకు 10 కిలోల చొప్పున 31 మంది రైతులకు వడ్ల బస్తాలు , ఒక్కో రైతుకు మూడు కిలోల చొప్పున 31 మంది రైతులకు కందులు అందజేశారు. అదేవిధంగా ఒక్కరికి 3 కేజీల చొప్పున 31 మంది రైతులకు జొన్నలు అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ఈ నాణ్యమైన విత్తనాలను పండించి మార్కెట్ లో అమ్మకుండా ఇతర రైతులకు సరఫరా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్త సి హెచ్ బాల చందర్, వ్యవసాయ అధికారి గోపీనాథ్ , ఏఈవోలు , ఏఎంసి డైరెక్టర్ యాకుబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిత్యానందం, బూర్ల వెంకటయ్య, మాచారం బాల్ రెడ్డి, కొడ్గల్ సాయి రెడ్డి, అశోక్ యాదవ్, చిన్న ఆదిరాల అంజి రెడ్డి , లక్ష్మన్ రావు, జోలం నర్సింహులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన మండల డిప్యూటీ తాసిల్దారు అలివేలు మంగమ్మ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో నీలహళ్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు భూ భారతి కి సంబంధించి భూ సమస్యలను ప్రజలను అడిగి దరఖాస్తులు తీసుకున్న రెవెన్యూ అధికారులు నీలహళ్లి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గరకు వచ్చి రైతుల ద్వారా మీరు మీ భూ సమస్యలు ఉంటే రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాము పరిష్కారం చేస్తారు అని అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. మండల రెవిన్యూ అధికారులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



**గద్వాల మేజర్ న్యూస్:** పట్టణంలోని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..హరీష్ రావు జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేసి,జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహేష్, రాజా రెడ్డి,పటేల్ జనార్దన్ రెడ్డి,డి.శేఖర్ నాయుడు,ఎస్.రాము నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి,గంజిపేట రాజు, ధరూర్ వెంకటేష్ నాయుడు, బాసు గోపాల్,కురవ పల్లయ్య,శ్రీ రాములు,బాసు బొజ్జయ్య నాయుడు,తిమ్మప్ప గౌడ్,నరసింహులు,నాగరాజు,రాముడు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ని కలిసిన సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఎమ్మెల్యే క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలపై,పార్టీ కార్యక్రమాల వ్యవహారాలపై మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు.

## అయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిర ఆదాయాన్ని అందించే పంట జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత,దీని ద్వారా రైతులకు లభించే ఆదాయ మార్గాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అయిల్ పామ్ ఒక శాశ్వత పంట ఒకసారి నాటితే పలు సంవత్సరాలపాటు ఆదాయం ఇస్తుందని అన్నారు.ఇది నీటి వినియోగం తక్కువగా ఉండే పంటగా రైతులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ప్రోత్సాహక కార్యక్రమాల కారణంగా సాగు మరింత లాభదాయకంగా మారుతోందని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద నాటిన మామిడి తోటను అదనపు కలెక్టర్ పరిశీలించారు. మొక్కల పెరుగుదల,నిర్వహణ, నీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి, తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి అక్బర్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ మే వా నూతన కమిటీ ఎన్నిక

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ ఆల్ మే వా మహ బూబ్ నగర్ జిల్లా నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు షేక్ షారుక్ హుస్సేన్, సయ్యద్ వహీద్ షా ఖాద్రి మంగళవారం ప్రకటించారు. సంఘం ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా ఇంఛార్జి ఎం ఏ రషీద్ గారు రాష్ట్ర కమిటీకి అందజేసిన నివేదిక ప్రకారం ఉత్తర్వులు జారీచేశామని వారు తెలిపారు. జిల్లా కమిటీ నూతనకమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అబ్దుల్ కలీల్, ఎం.డి సులేమాన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా మహబూబ్ అలీ సయ్యద్, కమాలుద్దీన్, ఖాదర్ వలీ, సయ్యద్ రహమత్ ఖాద్రి, ఉపాధ్యక్షులుగా కాజా బహద్దీన్, ఎం ఏ హాయి షరీఫ్, మహమ్మద్ మౌలాలి, ఉమెన్ విభాగం ఉపాధ్యక్షులుగా అమీనా బేగం ఆస్మా ఫాతిమా, అదనపు ప్రధాన కార్యదర్శులుగా మహమ్మద్ వాషిం, అజీముద్దీన్, జాకీరుద్దీన్, కోశాధికారిగా ఆరిఫ్ హుస్సేన్లను ఎంపిక చేసినట్టు తెలిపారు. మొత్తం 42 మంది కమిటీ మెంబర్లతో పాటు, పెన్షనర్స్ విభాగం అధ్యక్ష కార్యదర్శులుగా కాజా నిజాముద్దీన్, మహమ్మద్ అహ్మద్ , కోశాధికారిగా మహమ్మద్ రషీద్ మొత్తం ఎనిమిది మంది కమిటీలో ఉన్నట్లు తెలిపారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హన్మాన్ పల్లి గ్రామ సమీపంలో ఓ విద్యుత్ స్థంభం నుండి తీగలు తెగిపడి రెండు వారాలు గడుస్తున్న స్పందించడం లేదని గ్రామ శివారు రైతులు అంటున్నారు. గత రెండు వారాల కిందట స్థంభం కొద్దిగా వంగి ప్రమాదకరంగా ఉందని చెప్పిన అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఇ వివరణ: స్థంబాలు నూతనంగా రావాల్సి వస్తుందని వచ్చి రాగానే నూతన స్థంబాలు ఏర్పాటు చేసి సమస్య తీరుస్తామని అన్నారు.

## ఘనంగా పోలేరమ్మ బోనాల జాతర....





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సీపూర్ గ్రామములో మంగళవారము రోజు అంగరంగ వైబవంగ పోలేరమ్మ బోనాల పండగ జరుపుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నటువంటి ఈ పోలేరమ్మ బోనాల జాతరను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి బోనంతో పాటు, బోనాలతో ఊరేగింపుగా బయలుదేరారు. డొళ్ళతో డబ్బులతో ఆడుతూ పాడుతూ బయలుదేరుతూ అమ్మవారికి కాయ కర్పూర హారతులతో కోడిపుంజులతో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సంవత్సరం అంతయు వర్షాలు పడుతూ పాడిపంటలతో వర్ధిలి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అమ్మవారి ఆశీస్సులు మా యందున ఉండాలని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా మహిళలు ఎంతో శ్రద్ధతో బొడ్డెమ్మలతో పాటలు పాడుతూ కురువ డోలతో ఆడుతూ ఆడుతుండగా భక్తులు ఎంతో శ్రద్ధతో తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు మహిళలు వివిధ పార్టీల నాయకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషమ్మ బోనాల పండుగ

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామములో మంగళవారము రోజు అంగరంగ వైబవంగ పోలేరమ్మ బోనాల పండగ జరుపుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నటువంటి ఈ పోశమ్మ బోనాల జాతరను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి బోనంతో పాటు, బోనాలతో ఊరేగింపుగా బయలుదేరారు. డొళ్ళతో డబ్బులతో ఆడుతూ పాడుతూ బయలుదేరుతూ అమ్మవారికి కాయ కర్పూర హారతులతో కోడిపుంజులతో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సంవత్సరం అంతయు వర్షాలు పడుతూ పాడిపంటలతో వర్ధిల్లి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అమ్మవారి ఆశీస్సులు మా యందున ఉండాలని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా మహిళలు ఎంతో శ్రద్ధతో బొడ్డెమ్మలతో పాటలు పాడుతూ కురువ డోలతో ఆడుతూ పాడుతుండగా భక్తులు ఎంతో శ్రద్ధతో తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు మహిళలు వివిధ పార్టీల నాయకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మధ్యాహ్నం 2 గంటలకు మండలంలోని ఇందిరమ్మ మోడల్ హౌస్ వద్ద లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతులమీదుగా పంపిణీ కార్యక్రమం ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,లబ్ధిదారులు పాల్గొనాలని కోరారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

### - ప్రొ"జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రారంభం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో , పాక్స్ ఛైర్మన్ పుట్టి ఈదప్ప,వ్యవసాయ అధికారి మణిచందర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శివజ్యోతి, అజయ్, గోపాల్,రవి, నరేష్ రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి మణిచందర్ మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినప్పుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుంది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మరియు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు వ్యవసాయ వర్సిటి ఛాన్సలర్ అల్దాస్ ,జానయ్యసూచనలతో జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది.

## భూభారతి రెవెన్యూ చట్టం గ్రామసభలను వినియోగించుకోవాలి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలను ప్రజలు వినియోగించుకోవాలని రెవిన్యూ అదరపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు తెలిపారు. మంగళవారం అడ్డాకుల మండల పరిధిలోని శాఖా పూర్ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం(జూన్ 3 ) నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం చేయనున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మూసాపేట మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, ఈ కార్యక్రమం లో తహశీల్దార్ శేఖర్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ యూనివర్సిటీ నుంచి రైతులకు విత్తనాలు అందజేత



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడం కోసం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు మండలంలోని పోలేపల్లి గ్రామంలో విత్తనాల పంపిణీ చేపట్టారు. నుంచి నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్య క్రమంలో భాగంగా నాణ్యమైన విత్తనాలను మల్లెబోయినపల్లి రైతు వేదిక లో రైతులకు అందించటం జరిగిందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం అన్నారు. మంగళవారం పోలేపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్ర వేత సి హెచ్ బాలచందర్ తో కలిసి 31 మంది రైతులకు వడ్ల బస్తాలు అందజేశారు. ఒక్క రైతుకు 10 కేజీ బస్తా చొప్పున ఇవ్వటం జరిగిందనీ 31 మంది రైతులకు కందులతో పాటు ,ఒక్కో రైతుకు 3 కేజీ ల బస్తా చొప్పున అందజేశారు. అలాగే 31 మంది రైతులకు జొన్నలు కూడా ఒక్క రైతుకు 3 కేజీ బస్తా చొప్పున ఇవ్వటం అందజేశారు. ఈ నాణ్యమైన విత్తనాలను పండించి రైతులు మార్కెట్ లో అమ్మకుండా ఇతర రైతులకు సరఫరా చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి గోపీనాథ్ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకుబ్,నిత్యానందం , బూర్ల వెంకటయ్య, మాచారం బాల్ రెడ్డి, కొడ్గల్ సాయి రెడ్డి, అశోక్ యాదవ్, చిన్న ఆదిరాల అంజి రెడ్డి , లక్ష్మన్ రావు, జోలం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డు పై గందర గోళం

### - అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ఇప్పుడొక మాట



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో సిగ్నల్ గడ్డ దగ్గర పాత బస్టాండ్ కు బస్సులు వెళ్ళే రోడ్డు పై ప్రజల్లో గందరగోళం మొదలవడానికి మాజీ మంత్రి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కారణమని చేసిన నిర్వాకం కారణంగానే ప్రస్తుతం అంబేద్కర్ సర్కిల్ నుంచి పాత బజారుకు వెళ్లే రోడ్డు విషయంగా గందరగోళం ఏర్పడింది. మాజీ ఎంపీపీ నిత్యానందం ఆరోపించారు. గతంలో కొంత మంది ఆస్తులను కాపాడటానికి 167 వ హైవే మొదటి డిజైన్ ను మార్చడం ఆయన చేసిన తొలి పొరపాటు అని అన్నారు. గత పాలకుల స్వార్థం, నిర్లక్ష్యం కారణంగానే ఎన్.హెచ్. నిబంధనల ప్రకారం తొలగించాల్సినంత తొలగించలేదనీ ఆరోపించారు. పాత బజారుకు వెళ్లే రోడ్డు మీద అధికారులకు ఇప్పటికీ స్పష్టత లేదనీ అందుకనే గతంలో ఒక మాట ఇప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారనీ అన్నారు. ఇక ఇటీవల అఖిల పక్షం లో పెద్దన్న పాత్ర పోషించిన బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మరింత గందరగోళానికి గురి చేస్తున్నారనీ ఎద్దేవ చేశారు. అఖిల పక్షం ద్వారా పాత బజారుకు రోడ్డు లేదని బీఆర్ఎస్ నాయకులు చెప్తుంటే, రోడ్డు ఉందని లక్ష్మారెడ్డి చెప్తున్నారనీ అన్నారు. జాతీయ రహదారి విషయంలో ఎవరు అబద్దాలు చెప్తున్నారో ప్రజలు గుర్తించాలనీ పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి చెప్తున్నట్లు అంబేద్కర్ సర్కిల్ నుంచి పాత బజారుకు రోడ్డు ఉండి ఉంటే అఖిల పక్షం అవసరం లేదనీ, దీనికోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ని, ఎంపీ అరుణ ను అఖిల పక్షం కలవాల్సిన అవసరం అంత కంటే లేదన్నారు. ఇప్పుడున్న డిజైన్ లో పాత బజార్, కొత్త బజార్ వైపునకు పెద్ద వాహనాలు మళ్లడానికి అవకాశం లేదని అధికారులు చెప్తున్నారనీ ఏది స్పష్టత లేదాన్నారు. జాతీయ రహదారిలో ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పించడానికి, డబుల్ బెడ్రూంలు ఇప్పించడానికి ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. రాజకీయాల కోసం మాట్లాడే మాటలను పట్టించుకోకుండా అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మిన్హాజ్ పట్టణ కాంగ్రెస్, అశోక్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, రవి శంకర్ మాజీ ఎంపీటీసీ, రాజు గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్, వనం క్రిష్ణయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్, నర్సింహులు యాదవ్, పెద్దఆదిరాల సత్యం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గోపాల్ యాదవ్ మాజీ సర్పంచ్ గంగాపూర్, కొండేడ్ రవి మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు ప్రారంభం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికై భూభారతి పథకానికి శ్రీకారం చుట్టడంతో మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికల్, కుర్మిద్ద గ్రామాలలో మొదటిరోజు రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఎల్లికల్ గ్రామంలో రైతుల నుండి 51 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగిందని తహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు, అదేవిధంగా కుర్మిద్ద గ్రామంలో 21 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ వివరించారు, ఈ కార్యక్రమంలో డీటీలు అనిత, రాఘవేందర్ రెడ్డి, ఆర్ ఐ లు రాహుప్, రోహిత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నవీన్, జూనియర్ అసిస్టెంట్ జగదీష్, విష్ణు, శేఖర్, లక్ష్మయ్య, సిబ్బంది రమేష్ తదితరులు ఉన్నారు.

## భూభారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం
### - తహసిల్దార్ రవికుమార్



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించవచ్చునని తహసిల్దార్ రవికుమార్ వెల్లడించారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని సింగంపేట, కిష్టం పల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగంపేటలో తహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదం, పాసుబుక్కులలో తప్పులను సరిదిద్దుటకు రైతుల ద్వారా 12 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. అదేవిధంగా కిష్టం పల్లి లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ రెడ్యా నాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో రైతుల ద్వారా ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పోలీసు పెట్రోల్ బంక్, నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలి : ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ బంక్ పనులను నాణ్యవంతంగా చేపట్టాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కాంట్రాక్టర్ ను కోరారు. మంగళవారం రాజాపేట శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల పక్కన నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణం పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. నిర్మాణం పనుల్లో రాజీపడొద్దని నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వినియోగదారుల అభీష్టం మేరకు నాణ్యతతో కూడిన ఇంధనం సరఫరా జరుగుతుందని ఇందుకు సంబంధించిన పోలీసు శాఖ పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని ఆయన అన్నారు. నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేసి పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, కృష్ణయ్య,,రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈ విజయ కుమార్, సైట్ ఇంజనీర్. నరేష్, ఏఆర్ఎస్సై, నాగరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పట్ల ప్రభాకర్ రెడ్డి.



**రాజాపూర్ మెజర్ న్యూస్ :** తిరుమలాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం విగ్రహ పున ప్రారంభం వేడుకలో, ఉమ్మడి జిల్లాలడిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి.మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం



**వంగూరు మేజర్ న్యూస్ :** భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని తహసిల్దార్ మురళీ మోహన్ అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం మండలంలోని తిరుమలగిరి వెంకటాపూర్ గ్రామాలలో తహసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతాయని అన్నారు. భూభారతి చట్టం రావడం వలన రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ కీలకంగా మారిందని చెప్పారు.అన్యాయం జరిగితే ఆర్డిఓ కలెక్టర్ సీసీఎల్ స్థాయిలోనూ అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో కల్పించాలని వివరించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను ఈనెల 16వ తేదీ వరకు నిర్వహించి రైతుల భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ ఆర్ ఐ లు సుధా వసీం రెవెన్యూ సిబ్బంది మాజీ సర్పంచులు కడారి మల్లయ్య సంపత్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు కడారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు.....



**నర్వ మేజర్ న్యూస్:** నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమల్లో భాగంగా మంగళవారం నుంచి నర్వ మండలంలో గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం రోజు సిపూర్ మరియు రాంపూర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. నర్వ మండల వ్యాప్తంగా మూడు 3 తారీకు నుంచి ఈనెల 20 వరకు ఈ రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామాన నిర్వహిస్తామని తాసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో చోటు చేసుకున్న తప్పులను సరిచేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులో ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. మంగళవారం రోజు రెవెన్యూ సదస్సు రాంపూర్ మరియు సిపూర్ గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ రెండు గ్రామాలలో ప్రజలు తమ భూ సమస్యల పై మొత్తం 7 దరఖాస్తులు ఇవ్వడం జరిగింది అని తాహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. ఇచ్చినటువంటి ఫిర్యాదులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని తహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, ఆర్ఐ మల్లేష్, ఆర్ ఐ ఆశ మేడం, జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ, బాల్ రాజు, శివానంద్, సువర్ణ, ఆంజనేయులు, రికార్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, అంజనేయులు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

**- రైతులకు వరి 28 ,కంది 14 విత్తన కిట్లు పంపిణీ**
**- శాస్త్రవేత్త డా. ఈశ్వర్ రెడ్డి, ఏఓ సుదర్శన్ గౌడ్**



**కృష్ణ మేజర్ న్యూస్ :** నాణ్యమైన విత్తనాలతోనే రైతులకు అధిక దిగుబడి సాధ్యమవుతుందని శాస్త్రవేత్త డా. ఈశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం , వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన పంట సాగులో నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని శాస్త్రవేత్త డా. ఈశ్వర్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు లభించక సరైన దిగుబడులు సాధించలేకపోతున్నారని తెలిపారు. దానికి తోడు మార్కెట్లో నకిలీ విత్తనాలతో పంట దిగుబడి రాకా రైతన్న లబోదిబో మంటు అప్పుల పాలవుతున్నరన్నారు.అనంతరం రైతులకు నాణ్యమైన 28 వరి కిట్లు, 14 కంది పంట విత్తన కిట్లను పంపిణీ చేశారు. రైతులకు వివిధ రకాల పంటలో సాగు మెలకువలను, సందేహాలను శాస్త్రవేత్త, మండల వ్యవసాయ అధికారి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ అధికారులు సునీల్ కుమార్, అభిలాష్ , వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల భూములు చెంచులకే దక్కాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బక్కలింగయ్యపల్లి చెంచుల భూములు చెంచులకే ఇవ్వాలంటూ అచ్చంపేట ఆర్డీవో మాధవి కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ పార్టీ అచ్చంపేట ప్రధాన కార్యదర్శి పెరుముల గోపాలు డివిజన్ నాయకులు ఎస్ మల్లేష్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం బక్క లింగయ్య పల్లి గ్రామంలో మెన్లి పెద్ద ఎల్లయ్య జిల్లా గురువయ్య మెన్లి బయమ్మ వీళ్ళ భూములు సర్వే నెంబరు 30 31. 30 ఎకరాల భూమిని బక్క లింగయ్య పల్లి గ్రామంలో అక్కడ ఉన్నటువంటి లంబాడీలకు కౌలుకు ఇస్తే ఆ లంబాడీలు ఆ భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకొని ఆ చెంచులను తరిమికొట్టి ఆ భూములలో కబ్జా పైన వాళ్లే ఉన్నారు ఈ విషయంపై చెంచులు ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరిగి చాలా ఇబ్బందులకు గురయ్యారు ఈరోజు సంబంధిత ఆర్డిఓని కలిసి ఆ భూములను చేసే లంబాడీల పట్టాలను రద్దుచేసి మళ్లీ తిరిగి చెంచులకే పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 12 న జరిగే రెవిన్యూ సదస్సులలో వారిపైన చర్యలు తీసుకొని చెంచులకు న్యాయం జరిగేవిధంగా చూస్తామని అన్నారు కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ సలీముద్దీన్ దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి చెంచులు మంగ్లీ పెద్ద ఎల్లయ్య జిల్లా గురువయ్య మెన్లి బయమ్మ జిల్లా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే భూ పరిపాలన - డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి

**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని శేషం పల్లి గ్రామంలో మంగళవారం మల్దకల్ డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి భూభారతి రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేశలను నివృత్తి చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని డిప్యూటీ తాసిల్దార్ ఝాన్సీ రాణి స్పష్టం చేశారు. ఇప్పటికే మండలంలో శేషంపల్లి, పాల్వాయి గ్రామంలో పైలెట్ ప్రతిపాదికన రెవిన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలించిన పూర్తి చేస్తామని అన్నారు. భూభారతి కి సంబంధించి భూ సమస్యలను ప్రజలను అడిగి దరఖాస్తులు తీసుకున్న రెవెన్యూ అధికారులు, రైతుల ద్వారా మీరు మీ భూమి సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈనెల 3 నుంచి 20 తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రాణాలిక రూపొందించామని తెలిపారు. ప్రతిరోజు మండలంలో రెండు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు.

## నూతన తహశీల్దార్ గా జె. శ్రీనివాస్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన తహశీల్దార్ గా జె.శ్రీనివాస్ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో నర్వ మండలంలో డిప్యూటీ తహశీల్దారు గా విధులు నిర్వహిస్తూ ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు బదిలీ పై మండల నూతన తహశీల్దార్ గా నియమితులయ్యారు.ఇక్కడ ఇన్చార్జి ఎమ్మార్వో గా పనిచేసిన పుష్పలత మక్తల్ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ భూమి, రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందించి, మండల అభివృద్ధికి కృషి చేస్తానని తహశీల్దార్ పేర్కొన్నారు. అంతకుముందు కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది తో ఎమ్మార్వో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్క అధికారి విధిగా సమయపాలన పాటించి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచనలు, సలహాలు తహశీల్దార్ సూచించారు.

## భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి
## డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి



**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని శేషం పల్లి గ్రామంలో మంగళవారం మల్దకల్ డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి భూభారతి రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేశలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి స్పష్టం చేశారు. ఇప్పటికే మండలంలో శేషంపల్లి, పాల్వాయి గ్రామంలో పైలెట్ ప్రతిపాదికన రెవిన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలించిన పూర్తి చేస్తామని అన్నారు. ఈనెల 3 నుంచి 20 తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాలిక రూపొందించామని తెలిపారు. ప్రతిరోజు మండలంలో రెండు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్, తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలను అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి యామారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ,మండలంలో ఎంపిక చేసిన రైతులకు వరి ,జొన్న ,కంది వివిధ రకాల నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జగదీశ్వర్ రమేష్ వైష్ణవి తేజస్విని ఆర్తి, నాయకులు జమా ల్ పూర్ నరేష్ గౌడ్, మాధవరెడ్డి యాదయ్య గౌడ్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాకుతో వ్యక్తి మృతి

**ఊర్కొండ, మేజర్ న్యూస్:** కరెంటు షాకుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఊర్కొండపేట శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జకినాల పల్లి గ్రామానికి చెందిన బోయ జంగయ్య (36) మరో నలుగురితో కలిసి అడవి పందుల వేటకు వెళ్లారని అన్నారు. ఊర్కొండపేట శివారులో రేగిబావి సమీపంలో వేట కోసం విద్యుత్ వైర్లు పెట్టారని, అది మరచిపోయి వాటికి తగిలి బోయ జంగయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందగా ఒకరు అక్కడే ఉండి బాధితుడి సపర్యలు చేయగా మరో ముగ్గురు పారిపోయారని అన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై కృష్ణదేవ పేర్కొన్నారు

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదిక వద్ద దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన ఆదర్శ రైతులకు వ్యవసాయ శాఖ - ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం వారిచే అధిక దిగుబడినిచ్చే కంది, జొన్న, వరి సీడ్ ను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ..రైతు సంక్షేమమే ధేయ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగా ఇచ్చిన మాట మేరకు రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతులకు వరి ధాన్యంపై 500 బోనాస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. రైతుబంధు నెపంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలను ఎత్తివేసిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పనిముట్లు, స్పింక్లర్స్ సబ్సిడీలు ఇస్తూ, రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటుగా నిలుస్తున్నామన్నారు. గతంలో నుండి ఉన్న పంట బీమాను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తివేసిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి .పంట బీమా పథకాన్ని పునరుద్ధరించడంతో ఇటీవల నాలుగు మండలాలలో 2333 ఎకరాలలో అకాల వర్షాలు వడగండ్లకు రైతులు పంటలు నష్టపోతే, పంట బీమా పరిహారాన్ని ప్రభుత్వం రైతులకు అందజేసిందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారి యాసంగిలో కోయిల్ సాగర్ కు నీళ్లు తీసుకువచ్చామని, మన ప్రజా ప్రభుత్వంపై దేవుడి ఆశీస్సులతో 1984 తర్వాత రోహిణి కార్తిలో వర్షాలు కురవడంతో జూన్ మొదటి వారంలోనే నిన్న ఉంద్యాల పంప్ హౌస్ నుండి కోయిల్ సాగర్ కి నీళ్లు వదిలామన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో మూడు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తే, అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే రైతులకు లో వోల్టేజ్ సమస్య రాకూడదన్న ఉద్దేశంతో రైతులకు 150 ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా 13 కొత్త సబ్ స్టేషన్లను తీసుకురావడం జరిగిందని, వాటితో పాటు 133 %ఖఎ% సబ్ స్టేషన్ ను సైతం మంజూరు చేయించడం జరిగిందని, ఈ సబ్ స్టేషన్ల కు ఈనెల 6వ తేదీన. ఉపముఖ్యమంత్రి భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేయనున్నారని అన్నారు. నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి రైతులు అండగా నిలబడి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ. అరవింద్ కుమార్ రెడ్డి.దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప . కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి. కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు. రాఘవేందర్ రెడ్డి. దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్. పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలి. జికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోన రాజశేఖర్. మండల కాంగ్రెస్ కార్యకర్తలు .మరియు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి

### - జిల్లాలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు
### - రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం(జూన్ 3 ) నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం చేయనున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మూసాపేట మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు. మంగళవారం ఆయన అడ్డాకల్ మండలం శాఖా పూర్, భూత్పూర్ మండలం అన్నా సాగర్ గ్రామాలలో జరుగుతున్న సదస్సులలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, ఈ కార్యక్రమం లో తహశీల్దార్ లు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదు : వైద్యాధికారి రాహుల్ కు ఘన సన్మానం





**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి బదిలీలు తప్పవని వైద్య అధికారి శిరీష అన్నారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత రెండేళ్లుగా వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న రాహుల్ బదిలీపై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లడంతో మంగళ వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శిరీష వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్యాధికారి రాహుల్ కు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా చిన్నచింతకుంట మండల పాత్రికేయుడు సి. ప్రేమ్ కుమార్. మండల టిఆర్ఎస్ నాయకులు ఎస్. ఐ. ఆర్నాల్డ్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వైద్యాధికారి శిరీష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి బదిలీలు తప్పవని ఆమె అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా వైద్యాధికారి రాహుల్ విధి నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలను మర్చిపోలేనివని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శోభారాణి ఎం పి హెచ్ ఈ ఓ ఆంజనేయులు హెల్త్ సూపర్ వైజార్లు అబ్బాస్ జగదీశ్వరీ సత్యమ్మ స్టాఫ్ నర్సులు పి అనిత ఎన్సిడి స్టాఫ్ నర్స్ ఏ అనిత ఏఎన్ఎం పద్మావతి ఆయా గ్రామాల ఏఎన్ఎంలు ఎల్ డి సి కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు డిఇఓ ప్రవీణ్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ మునేశ్వరి అటెండర్ యాదయ్య ఆనంద్ రజియా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గోపన్ పల్లి లో ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో నేడు రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మ వారి. బోనాల తో అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలను తీసుకుని తమ ఇంటి దైవంగా భావిస్తూ మొక్కులు చెల్లించుకుని ఆలయం చుట్టు ప్రదర్శనలు చేసి ఘనంగా బోనాల వేడుకలు. ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో అనంత నాగిరెడ్డి .చిలకమ్మా, నవీన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి ,మహేందర్ రెడ్డి,శ్రీనివాసులు కుమ్మరి బుచ్చన్న రాములు,కురుమూర్తి ,గొల్ల భవంత్. మహిళలు గ్రామస్తులు గ్రామ పెద్దలు. పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీని పరామర్శించిన ఎంపీ డాక్టర్ మల్లు రవి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యానికి గురైన మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్ ను మంగళవారం ఉదయము నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ల పెల్లి యాదయ్య బొప్పల్లి నిరంజన్ మామిళ్ళపల్లి శారద ఎల్ల స్వామి.

## దేశంలోనే గొప్పది ఇందిరమ్మ ఇళ్ల పథకం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యు ఐ)కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక గొప్ప పథకమని ఇతర ఏ రాష్ట్రంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చే పథకం లేదని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు స్థానిక ఎమ్మెల్యే చిట్టెం.పర్ణిక రెడ్డి కి ప్రజల తరుపున కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు.

## నాగల్ కడుమూరులో రైతు నేస్తం సదస్సు



**అమరచింత, మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్లో రైతులందరూ సకాలంలో పంట పొలాలలో విత్తనాలను వేసి పంటలను సాగు చేసుకోవాలని కొత్తకోట డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దామోదర్ రైతులకు సూచించారు. అమరచింత మండల పరిధిలోని నాగుల్ కడుమూరు రైతు వేదికలో రైతు నేస్తం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ హాజరై రైతులకు పలు సూచనలను చేశారు. రైతులకు మినీ కిట్స్ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్, వ్యవసాయ విస్తరణ అధికారులు శివకుమార్, నందకిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ తన తండ్రి రామన్ గౌడ్ జ్ఞాపకార్థం తోపాటు తన సోదరుడు భాస్కర్ గౌడ్ (ఎన్ఆర్ఐ) పుట్టినరోజు సందర్భంగా మంగళవారం నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా తండ్రి జ్ఞాపకార్థం తో పాటు మా అన్నయ్య పుట్టినరోజు సందర్భంగా శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.పేద మహిళలకు చీరలతో పాటు దుప్పట్లను అందజేశామని ఆయన తెలిపారు.మేము సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు ఉపయోగిస్తామని ఆయన తెలిపారు.సమాజ సేవ చేయడంలో ఎంతో తృప్తిని ఇస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద విధానాలపై పోరాటం కొనసాగిస్తాం.

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను బిజెపి ప్రజలపై రుద్దుతూ మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం తీవ్రతరం చేసిందని దానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. మంగళవారం సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవన్లో ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందడమే కాకుండా ప్రజా సమస్యలను తీర్చకుండా దేశాన్ని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు, దేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నడుపుతున్నాడు లేక అమెరికా అధ్యక్షుడు ట్రంపు పరిపాలిస్తున్నాడు అర్థం కావడం లేదని అన్నారు, భారత్ పాకిస్తాన్ యుద్ధాన్ని నేనే ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్న ఆ మాటలను దేశ ప్రధాని ఖండించకపోవడం ఆక్షేపనీయమని అన్నారు, పాకిస్తాన్ మతోన్మాద చర్యలను తుద ముట్టించేందుకు అన్ని పార్టీలు బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలిపిన ట్రంప్ ఆజ్ఞతో ముగించుకోవడం దుర్మార్గమని అన్నారు, దేశంలో మెజార్టీ మతోన్మాదమైన మైనార్టీ మతోన్మాదమైన దేశ ప్రజలకు ముప్పని వాటిపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు, దేశంలో ఉగ్రవాదుల చేతిలో మరణించిన కుటుంబాలను పరామర్శించే సమయం లేని నరేంద్ర మోడీ ఎలక్షన్లు జరిగే బీహార్ లో మాత్రం సుడిగాలి పర్యటనలు చేయడం దేశ ప్రజలపై తనకున్న ప్రేమ అర్థమవుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు కార్యదర్శువర్గ సభ్యులు బి ఆంజనేయులు, ఆర్ శ్రీనివాస్, సి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, పరశురాములు, బాలస్వామి, శ్రీనివాస్, ఈశ్వర్, అశోక్, రామయ్య, శివ వర్మ సైదులు, కాశన్న, బాల్ రెడ్డి, జగన్, లక్పతి నాయక్, తదితరులు ఉన్నారు.

## నిర్వాసితులకు అన్ని వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు అర్%ఢ%అర్ కింద కేటాయించే స్థలాన్ని అన్ని వసతులతో వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ (ఎల్. ఎ.) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అనాధ, బడి బయట పిల్లలను గుర్తించాలి -అదనపు కలెక్టరు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న (అనాథ, పాక్షిక అనాధ, స్కూల్ డ్రాప్ ఔట్, అక్రమ రవాణా మొదలగు) బాలలను గుర్తించడానికి ప్రతీ గ్రామంలో ఆశా వర్కర్, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్ ల తో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఐ.సి.పి.ఎస్. చైల్డ్ లైన్ సిబ్బంది, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, శిశు, అభివృద్ధి శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా గ్రామంలో ఉన్నటువంటి కుటుంబాలను గుర్తించి అలాంటి కుటుంబంలో ఉన్నటువంటి పిల్లల డాటాను సేకరించాలన్నారు. ఆ డాటాను విజన్ ఎన్జీవో అభివృద్ధి చేసినటువంటి ఆన్ లైన్ లింకులో అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఆన్ లైన్ లింకు కు సంబంధించి విజన్ సంస్థ ట్రైనింగ్ నిర్వహించి పూర్తి డాటాను ట్రైనింగ్ నిర్వహించిన వారం లోపల ఆన్ లైన్ లింకు లో అప్ లోడ్ అయ్యేవిధంగా షెడ్యూల్ చేసుకోవాలని ఆదేశించారు. విలేజ్ ప్రొఫైల్ అధారంగా తమ సంస్థ జిల్లాలోని సర్వ మండలంలో అనాథ, పాక్షిక, బడి బయట పిల్లల సర్వే చేసినట్లు విజన్ సంస్థ సభ్యులు తెలిపారు. సమావేశ అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు జిల్లాలో ఉన్న నిరక్షరాస్యులను ( 15 సంవత్సరాల నుంచి 35 వయస్సు కలిగిన) అక్షరాస్యులుగా మార్చేందుకు డి ఆర్ డి ఏ అంగన్వాడి కార్యకర్తలు, మెప్మా, విద్యాశాఖ తరపున వాలంటీర్లు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డీ ఎల్ పి వో సుధాకర్ రెడ్డి, జి సి డి ఓ నర్మద, డిపిఓ బిక్షపతి, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ నరసింహ, ఏ పీ వో అనిల్ కుమార్, సిడిపిఓ లు పాల్గొన్నారు.

# ఎస్ఐ విక్రమ్ కు ఘన సన్మానం



**నవాబుపేట్ మెజర్ న్యూస్:** నవాబుపేట్ మండల ఎస్ఐ విక్రమ్ కి మంగళవారం ఘన సన్మానం నవాబుపేట మండల సీనియర్ సిటిజెన్ ఫోరం ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో జరిగింది. ఐ ఆర్ క్యూబిక్ కోడ్ వినియోగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానము సాధించి ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందినందుకు సీనియర్ సిటిజన్ ఫోరం ప్రతినిధులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అలాగే పోలీస్ ఉత్తమ సేవా పురస్కారాన్ని పొందిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరిని కూడా ఈ సందర్భంగా వారు సన్మానించారు ఈ కార్యక్రమంలలో సీనియర్ సిటిజన్ ఫోరం మహబూబ్ నగర్ అధ్యక్షుడు జగపతి రావు,ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం,నవాబుపేట సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు చిగుళ్లపల్లి నరసింహులు,ప్రధాన కార్యదర్శి చౌదరి వెంకటేశ్వరప్ప మండల నాయకులు మాజీ జెడ్పిటిసి ఇందిరాదేవి,రిటైర్డ్ హెచ్ఎం సరస్వతమ్మ, వేణునాథం, చంద్రశేఖర్,విజయ్ కుమార్,ప్రేమ్ సుధాకర్,లతీఫ్,పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవఖానాను తనిఖీ చేసిన జాతీయ బృందం



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలపై ఆరా నాగర్కర్నూల్ మండలంలోని గగ్గలపల్లి పల్లె దవఖానను మంగళవారం డాక్టర్ శరణప్ప ఆధ్వర్యంలో జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పల్లెదవాఖానలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలు వర్చువల్‌గా పరిశీలించింది. గ్రామంలో ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ, టీకా కరణ, జీవనశైలి వ్యాధులైన అధిక రక్తపోటు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా అందిస్తున్న మందుల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న రికార్డులను, ఆన్లైన్లో పోర్టల్‌లో నమోదు చేసిన డేటాను పరిశీలించారు. కాలానుగుణంగా వచ్చే దోమ కాటు వ్యాధులు డెంగ్యూ, మలేరియా, కలుషితమైన నీరు ఆహారం ద్వారా వ్యాపించే టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు తదితర వ్యాధుల నివారణ గురించి అవగాహన కలిగించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మంజుల వాణి, పెద్ద ముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి, డిపిఓ రేనయ్య, ఏవో అనంత చారి, క్వాలిటీ మేనేజర్ సంతోష్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు ప్రీతి, డాక్టర్ నీరజ్, ఎంపిహెచ్‌ఈఓ ఫసియుద్దీన్, పర్యవేక్షకురాలు జ్యోతి, ఆరోగ్య కార్యకర్త రాజ వర్ధన్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ బ్యాక్ లాగ్ ఫీజు చెల్లించండి

**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** డిగ్రీ బ్యాక్ లాగ్ పరీక్షల కోసం ఇయర్ వైజ్ స్కీం కింద వన్ టైం ఛాన్స్ అనే ప్రత్యేక నోటిఫికేషన్ ను మంగళవారం పాలమూరు యూనివర్సిటీ వారు జారీ చేశారు.పాలమూరు యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ బి ఏ, బి. కామ్, బి ఎస్ సీ సంవత్సరం ప్రకారం గా చదివి, బ్యాక్ లాగ్ సబ్జెక్టు లు ఉన్న అభ్యర్థుల కోసం పీ యూ నోటిఫికేషన్ జారీ చేసిందని, డిగ్రీ మూడు సంవత్సరాలు (3ం3ం2)అదనంగా రెండు సంవత్సరాలు ఉన్న విద్యార్థులు అప్లై చేసుకోవాలని, ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూన్ 16 వరకు, అపరాధ రుసుముతో ఈనెల 20 వరకు అప్లై చేసుకోవచ్చుని పరీక్షల నియంత్రణ అధికారి డా కె.ప్రవీణ ఓ ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని, మిగతా వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదించాలని, డాక్టర్ కే ప్రవీణ కోరారు.

## అప్పులతోనే పారిశుద్ధ పనులు చేస్తున్న కార్యదర్శులు

### - 17 నెలలు దాటిన జీ పీ ఎన్నికల నిర్వహించరా?

### - పార్లమెంటు కన్వీనర్ దోకూర్ పవన్ కుమార్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** సర్పంచుల పదవీకాలం 17 నెలలు దాటిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కార్యదర్శులు అప్పులు చేసి పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్నారని మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ దోకూర్ పవన్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో అడ్డాకుల, మూసాపేట భూత్, మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడడం లేదని నిధులు కేటాయించక పోవడంతో గ్రామ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ చాలా వరకు గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో లక్షల కోట్ల అవినీతి చేసిన కేసీఆర్, కేటీఆర్ లను జైలులో వేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వారితో కుమ్మక్కై అవినీతి సొమ్మును పంచుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఇన్ చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి, అడ్డాకుల, మూసాపేట మండల బీజేపీ అధ్యక్షులు రమేష్, పీకే నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, గట్టు మల్లేష్, సుధాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కొండారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మీ, అశోక్ రెడ్డి, సుందరయ్య, రఘువర్ధన్ రెడ్డి, రవీందర్ గౌడ్, చెన్న గౌడ్ రాచాల రంజిత్, మహేష్, ధాబారాజు, గుడిబండ రవి, కరుణాకర్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, ఎంపీలు



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీ రెండు ట్రాన్స్ఫారాలు మరియు కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి మంగళవారం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితోపాటు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్పర్సన్ గంగాపురం రాజేందర్ అన్న అడ్వకేట్, పురపాలక చైర్పర్సన్ గార్లపాటి శ్రీనివాసులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డి, సాయి నగర్ కాలనీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు, పట్టణ అధ్యక్షులు కటకం రఘురాం,మరియు కౌన్సిలర్ అప్ప శివ,రమేష్ యాదవ్, బాబా, ఆకుల వెంకటేష్, కో–ఆప్షన్ నెంబర్ రాములు, ఖాదర్, ఉమామహేశ్వర చైర్పర్సన్ మాధవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ట్రాన్స్ఫారం డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన విచ్చేసిన ఎమ్మెల్యే కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి చేయడం నా లక్ష్యం అని ఎమ్మెల్యే సహాయ సహకారలతో కాలనీ అభివృద్ధి చేస్తానని అన్నారు.

## బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

### - ఉదయపు నడకలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాధితులను కలిసిన ఎమ్మెల్యే





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పానగల్ రోడ్డులో గల రోడ్ల విస్తరణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని నాయకులు సాధ్యం కానీ హామీలు ఇచ్చి వాటిని పూర్తిగా విస్మరించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి ముందు రోడ్ల విస్తరణ బాధితులు వాపోయారు. ఏ ఒక్కరు నష్టపోకుండా తగిన పరిహారం చెల్లిస్తామని హామీ కోల్పోయిన ఆవాసాలను బట్టి డబల్ బెడ్ రూంలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, నష్టపరిహారం, అందిస్తామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ పార్టీ హయాంలో నమ్మించి మోసం చేశారని వాపోయిన బాధితులు అందరం కలిసి ముందుకెళితే వనపర్తి పట్టణం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, వనపర్తి పట్టణంలో చేపట్టే రోడ్ల విస్తరణ కు ప్రతి ఒక్కరు సహకరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు మంగళవారం ఉదయం వనపర్తి పట్టణంలోని పానుగల్ రోడ్డులో గల 22, 23 వార్డుల లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రోడ్డు విస్తరణలో నివాసాలను కోల్పోతున్న బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు వనపర్తి ఆర్డిఓ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందితో బాధితులను కలిసిన ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలోనే బాధితులకు కావలసిన వివరాలను నమోదు చేసుకున్నారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత బి అర్ ఎస్ పార్టీ పాలనలో రోడ్ల విస్తరణకు అంకురార్పణ చేశారని నాడు ఎన్నో హామీలను గుప్పించి అడుగడుగునా తమను మోసం చేసి పోయారని ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వారి గోడును వెళ్ళబోతున్నారు బాధితుల నష్టాన్ని బట్టి కావలసిన పరిహారాన్ని అందించాలని వారు కోరారు ఇప్పటికే కొంతమందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అవి ఉపయోగానికి పనికి రాకుండా ఉన్నాయని...వాటిని సరిచేసి ఇవ్వాలని, అదేవిధంగా వృద్ధులైన తమకు సెకండ్ ఫ్లోర్ థర్డ్ ఫ్లోర్లలో ఇండ్లను కేటాయిస్తే వెళ్లలేకపోతున్నామని వారు వాపోయారు. తమకు అనుకూలమైన చోట ఇప్పించాలని వారుకు ఎమ్మెల్యేను కోరారు బాధితుల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందిస్తూ రోడ్డు వెడల్పు చేయడం తప్పనిసరి అనీ... దానికి అందరూ సహకరించాలని రోడ్డు వెడల్పులో ఇండ్లను కోల్పోతున్న ప్రతి ఒక్కరికి వారి వారి నష్టానికి తగినట్లుగా తగిన సహాయ సహకారాలు అందజేస్తామని వారికి భరోసా కల్పించారు కార్యక్రమంలో వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు విత్తనాలను అందజేసిన ఎమ్మెల్యే వాకిటి



**నర్వ మేజర్ న్యూస్:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు నర్వ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతులకు విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు వరి, కంది, పచ్చ జొన్న లాంటి విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందేలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస, ఏవో అఖిలారెడ్డి, ఏ ఈ ఓ లు క్రాంతి, అర్షియా, అంజప్ప, కథలప్ప, మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకుల కృష్ణారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ వివేకవర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, నర్వ మండల యూత్ అధ్యక్షులు అశోక్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మహేష్, అంజి రెడ్డి, అయ్యప్ప రెడ్డి, మూర్తి, నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రానున్న వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పుర కమిషనర్ మహమ్మద్ షేక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం పట్టణంలోని డ్రైనేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు, డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని రోడ్లను శుభ్రంగా ఉంచాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు, అదేవిధంగా నీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నీటి సరఫరా సిబ్బందికి సూచనలు చేశారు, ఆయన వెంట శానిటేషన్ ఇన్స్పెక్టర్ రంగన్న, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**గద్వాల జిల్లా :**

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350